
# జీవన సంధ్య

**కాకాని కమల**




"అమ్మాయి సంధ్యా...సంధ్యా" అంటూ ఉత్సాహంగా తలుపు తట్టాడు రామ్మూర్తి.

కర్టెన్ క్లాత్ మీద పువ్వులు కుడుతున్న సంధ్య, తండ్రి పిలుపు విని చరాలున లేచివచ్చి తలుపు తీసింది.

భర్త కంఠం విన్న సీతమ్మ కూడా వంట గదిలోనుంచి గబగబా హాల్లోకి వచ్చింది.

రామ్మూర్తి భార్యని చూస్తూనే చిరునవ్వులు చిందించి చెప్పులు విడిచి కుర్చీలో కూర్చున్నాడు. పై కండువా తీసి ముఖం తుడుచుకుంటూ "రామ రామ" అనుకున్నాడు తనలో తను. అది కాస్త ఆయనకి ఊతపదం.

"వెళ్ళిన పని అయినట్లుంది" అనుకుంది తృప్తిగా సీతమ్మ భర్త ముఖంలో చిందులు వేస్తున్న ఆనందం చూస్తూ.

"సంధ్యా! నాన్నగారికి కాసిని మంచినీళ్ళు తెచ్చియ్యి." అని భర్త కేసి చూస్తూ "ప్రయాణం బాగా జరిగిందా?" అంది.

"ఆఁ ... ఈసారి ప్రయాణం బ్రహ్మాండంగా జరిగింది. రైల్లో కూర్చుందుకే కాదు పడుక్కుందుకు కూడా జాగా దొరికింది" అన్నాడు.

**రాలిన ముత్యాలు**
**శ్రీ సోమసుందర్**

నిన్నటివరకూ ఛందస్సునే
భావించాను ధనుస్సుగా
కావ్యానికి ప్రాణమైన భావం
భవ్యతరమైన బాణమే!

"ఇంకేం!? అందుకేనా ఇంత ఆనందం" అని నవ్వి "ఇంతకీ ఆ వెంకట్రామయ్యగార్ని కలిశారా?" అన్నది అరాగా.

"నాన్నా! ఇవిగో" అంటూ కూతురు అందించిన మంచినీళ్లు తాగి "లేదు..." అన్నాడు తాపీగా రామ్మూర్తి.

తల్లీ కూతుళ్లు ఒకళ్ల మొఖాలు ఒకరు చూసుకున్నారు వింతగా.

"ఏం? ఆయన వూళ్లో లేడా?"

"ఏమో ...నాకేం తెల్సు. నేనసలు ఆయన ఇంటి గుమ్మం మెట్లు కూడా ఎక్కలేదు" అన్నాడు రామ్మూర్తి జేబులోంచి చుట్ట తీసి వెలిగిస్తూ.

సీతమ్మకి ఆశ్చర్యంతో క్షణంసేపు నోట మాట రాలేదు.

నేనేకదా భార్యని సస్పెన్సులో పెట్టా నన్న గర్వంతో చుట్ట కాల్చటం మొదలు పెట్టాడు.

"ఏమిటి? ... పనికట్టుకుని స్కూలుకి సెలవుపెట్టి, డబ్బు కూడేసుకుని ఆయన్ని కలిసి పిల్లకి సంబంధం మాట్లాడి వస్తానని వెళ్లిన పెద్దమనిషి, తీరా ఆవూరు వెళ్లి ఆయన్ని కలవకుండానే రావటమా? మరి అయితే ఎందుకు వెళ్లినట్లు? ఎందుకు వచ్చినట్లు? రైల్లో పడుకుని ప్రయాణం చెయ్యటానికా?" అనుకుంది.

ఆశ్చరం నుంచి తేరుకుని భర్తకేసి తిరిగే సరికి ఆయన గుప్పు గుప్పున చుట్ట పొగ వదుల్తూ కనిపించాడు.

దాంతో ఆవిడకి చిర్రెత్తుకొచ్చింది. అసలు విషయం చెప్పక ఏమిటీ నాన్చుడు? అను కున్నది.

కాస్త దూరంగా వున్న కుర్చీని భర్త దగ్గరకు బరబరా జరుపుకుని కూర్చుంటూ "ఇంతకీ మీ రసలు హైదాబాదుకి వెళ్లారా లేదా?" అంది అనుమానంగా.

"చూడు సీతా. ఒక్కొసారి ప్రయాణం పెట్టుకున్న వేళా విశేషం చాలా మంచిది. అన్నీ సవ్యంగా జరిగిపోతాయి. ఇంతకీ మన సంధ్య చాలా అదృష్టవంతురాలు. ఎందుకో తెలుసా? చెప్తాను విను......"

"నేనసలు వెంకట్రామయ్యగారిని * కలుద్దామని వెళ్లానా? తీరా హైద్రబాదుకి ఇంకో రెండు స్టేషన్లు వుందనగా నాకు మన రమేష్‌కుమార్ కనిపించాడు. అతను ప్రస్తుతం మెడిసిన్ పూర్తిచేసి గవర్నమెంటు వుద్యోగం చేస్తూ ఎం. డి. చేస్తున్నాడట. ఇంతకీఅసలు నీకతను గుర్తున్నాడా"అన్నాడు.

సీతమ్మ స్ఫురణకి, తెచ్చుకుందుకు ప్రయత్నిస్తూ "గుర్తులేకేంగాని... రమేష్‌కుమార్ అంటే ఆ విశ్వనాధంగారి అబ్బాయి రమేష్. అంటే ఆ కవలపిల్లల్లో పెద్దవాడు కదూ! మనింట్లో వున్న ఆ టేబుల్ లైట్ మీకు ప్రజెంటు చేసింది అతనే కదూ!" అంది. అతని రూపాన్ని గుర్తుకి తెచ్చుకుంటూ.

"అమ్మయ్య. రక్షించావ్. అక్షరాల అతనే. విశ్వనాధంగారి కవలపిల్లల్లో పెద్దబ్బాయి. రెండో అబ్బాయి సురేష్‌కుమార్. ప్రస్తుతం వరంగల్‌లో యింజనీరింగ్ కోర్సు ఆఖరి సంవత్సరంలో వున్నాడట. వాళ్లు ఒకప్పుడు నా స్టూడెంట్స్ అని చెప్పుకుందుకు నా కెంతో ఆనందంగా వుంది"......

"సరే. ఇంతకీ అసలు విషయం చెప్తాను నన్ను ప్లాటుఫారంమీద చూసి తను కూడా గబగబా నేనున్న పెట్టెలోకి ఎక్కాడు. తన్ను చూసి చాలా ఆనందించాడు. "మాష్టారూ...... మాష్టారూ" అంటూ ఎంతో ఆపేక్షగా పలకరించాడు.

ప్రస్తుతం వాళ్ల నాన్నగారు రిటైర్ అయి వాళ్ల స్వంత వూళ్లోనే వ్యవసాయం చూసుకుంటున్నారట.

రమేష్ హాస్టల్‌లో వుంటున్నాడు. ఎం. డి రెండో సంవత్సరం కూడా త్వరలోనే పూర్తి కావస్తున్నది.

"ఇంతకీ మీకు హైద్రాబాదులో ఏంపని మాస్టారూ?" అన్నాడు.

"సంధ్యకి పెళ్లిసంబంధం చూడటం కోసమని వివరంగా చెప్పాను. అప్పుడతనే మన్నాడో తెలుసా సీతా?..."

"మీ సంధ్యకి ఇంకా పెళ్లి కాలేదా మాస్టారూ!?" అన్నాడు సంభ్రమంగా రమేష్.

"లేదు నాయనా! రెండు మూడు సంబంధాలు చూశాను. ఒకటి వుంటే ఒకటి లేదు. నేనా వేలకి వేలు కట్నం ఇచ్చుకోలేని వాణ్ని. నాకు కూతురైనా కొడుకు అయినా అదేకదా! ఏదో దాన్ని ఓ అయ్యచేతిలో పెడితే నా బాధ్యత తీరిపోతుంది. అమధ్య కొన్నాళ్లు చదువు మానేసింది. కాని ప్రస్తుతం మళ్లీ బి. ఎ. కి చదువుతున్నది" అన్నాడు రామ్మూర్తి.

కొద్దిసేపు ఇద్దరిమధ్యా మౌనం రాజ్యం చేసింది.

తరువాత అతనే మెల్లిగా అన్నాడు. "మాస్టారూ! మీరేమి అనుకోనంటే నేనో విషయం చెపుతాను" అని.

"అనుకోవటానికేముంది. చెప్పు రమేష్" అన్నాడు రామ్మూర్తి.

"ఏంలేదు మాస్టారూ. మీ కభ్యంతరం లేకపోతే మీ సంధ్యని నేను చేసుకుంటాను. నేను ఏదో ఆవేశంలో అనాలోచితంగా చెప్తున్నాననుకోకండి. నా మనసులో ఎన్నాళ్లక్రిందటో మొలకెత్తిన కోరిక ఇది. అప్పట్లోనే అంటే ... అంటే ... నేను మీ యింటికి ట్యూషన్‌కి వచ్చే రోజుల్లోనే సంధ్య నా మనసుని ఆకట్టుకుంది. నా హృదయంలో చోటుచేసుకుంది. కాని అప్పట్లో సంధ్య అంటే నాకెంత ఇష్టమున్నా అప్పటి నా పరిస్థితి వేరు. అప్పుడు కేవలం నేను విద్యార్థిని. నేను ఒక ఆదర్శం పెట్టుకున్నాను. ఎంతటి కష్టనష్టాలకోర్చి అయినా నేను ఓ డాక్టర్ని కావాలి. ఆ తరువాతే నా మనసు నా జీవితం అన్న విషయాలకి ప్రాముఖ్యం ఇచ్చేది అసలు అప్పట్లో నాకంటూ ఓ వ్యక్తిత్వం, స్థానం లేని అటువంటి పరిస్థితుల్లో ప్రేమకి - పెళ్లికి ప్రాముఖ్యం లేదు. అందుకే సంధ్యపై ఎంత కోరికవున్నా, సంధ్య నాచెయ్యి జారిపోతుం దేమోనన్న భయమున్నా నేను ఏమీ చెయ్యలేక పోయాను. కాని ఇప్పుడు నా అదృష్టం కొద్దీ మీరు కనిపించారు అవకాశం వచ్చింది కనుక చెప్తున్నాను మీకు అభ్యంతరం లేనిపక్షంలో నేను సంధ్యని నిండు మనసుతో స్వీకరిస్తా. ఆలోచించండి. సంధ్యనికూడా కనుక్కోండి" అన్నాడు.

"సంధ్యనికూడా కనుక్కోండి" అన్నాడు

గాని ఆ అవసరం లేదని అతని మనసుగట్టిగా చెప్తోంది. ఎందుకంటే లేత హృదయాల్లో చిగురించిన ప్రేమ చాలా బలమైంది. అప్పట్లో సంధ్యకికూడా తనంటే చాలా ఇష్టం వుండేది. ఇప్పుడు ఆమె అభిప్రాయం మారిందేమో ... తను చెప్పలేదు గాని, ఆరోజుల్లో తను కనిపించగానే ఆమె కళ్ళల్లో మెరిసే మెరుపు ఎంతటిదో తనకి బాగా జ్ఞాపకం వుంది. మాస్టారికి మాత్రం ఎందుకుంటుంది అభ్యంతరం ?'' అనుకుంటూ ఆయనకేసి తిరిగాడు.

''రమేష్'' అంటూ కృతజ్ఞత నిండిన చూపుల్తో రామ్మూర్తి అతని చేతిని తన చేతుల్లోకి తీసుకున్నాడు.

''రమేష్! ఆలోచించు కోటానికేముంది నాయనా ? అన్ని విధాల వున్నతుడివి. అంతస్తుల అంతర్యం తప్పించి వేరే అడ్డంకులు ఏముంటాయి. మీ ఎత్తుకి నేను తూగగలనా చెప్పు అదొక్కటే నా ఆలోచన. లేకపోతే నేనే వచ్చి స్వయంగా నిన్ను అడిగి వుండేవాడిని. ఆశకి కూడా అంతం వుండాలి కదా !'' అన్నాడు రామ్మూర్తి.

అందుకు రమేష్ జవాబు ఇది.

''మాస్టారూ ! అదంతా మీకనవసరం. మీరు నాన్నగార్ని కలవండి. చాలు. మిగలా విషయాలు అన్ని నేను మాట్లాడుకుంటాను నాకు కట్నంమీద మోజులేదు. సంధ్యనే కాదు నేను అసలు వివాహం అంటూ చేసుకుంటే కట్నం తీసుకోకుండానే. డబ్బుకి కాక,

# జీవన సంధ్య

అమ్మాయికి, ఆమె వ్యక్తిత్వానికి విలువనిచ్చి చేసుకునేది పెళ్ళి కాని ఇంత చదువు చదువుకున్నది వెర్రిగొర్రెలా డబ్బుకి అమ్ముడుపోవటానికి కాదు...

నాన్నగారు ఏమంటారోనని మీరు భయపడి కించపడవలసిన పనిలేదు. నా అభిప్రాయాల గురించి, నా ఆదర్శాల గూర్చి నాన్నగార్కి ఎప్పుడో ఖచ్చితంగా చెప్పాను. నాన్నగారు అభ్యంతరం చెప్తారని నేను అనుకోను. అసలు చెప్పరు. చెప్పినా నేను లక్ష్యపెట్టను. పెళ్ళి చేసుకునేది నేను. నా భార్యని ఎంచుకోవల్సింది నేను. నాకు అక్కర్లేని కట్నకానుకల విషయంలో పెద్దవాళ్ళ ప్రమేయం వుండదు. నాకుగా నేను సంధ్యని చేసుకుంటాను. కాని పెద్దవారు నాన్నగారికి తెలుపటం ధర్మం. కాని నేను ఒక్క విషయం గర్వంగా చెప్పుకోగలను మాస్టారూ మా నాన్నగారు చాలా మంది తండ్రుల్లాంటి వారు కాదు. ఆయన పెద్దరికాన్ని ధ్వంసం చేసుకునేటంతటి అల్పత్వం ఆయనలో లేదు. మా నాన్నగారిలో నేను కేవలం తండ్రినే కాదు, ఒక మంచి స్నేహితుడ్ని కూడా చూసుకోగలిగాను. ఎన్నోసార్లు నేను అటువంటి అనుభూతితో ఫీలయ్యాను'' అన్నాడు ఆనందంగా రమేష్.

అతను చాలా నమ్మకంగా గట్టిగాచెప్పాడు అందుకే నేను వెంకట్రామయ్యగార్నికలుసుకోలేదు. రమేష్ కోరి చేసుకుంటానన్నాడు కనక గాని లేకుంటే అతను మన చేతికి అందని చందమామే కదా! సరే... ఈ సంగతి ఏమిటో తేల్చుకున్నాకనే ఆ వెంకట్రామయ్యని కలవచ్చని వూరుకున్నాను' అసలు రమేష్ కూడా అదే అన్నాడు. ''అంత అవసరం మీకు రాదు మాస్టారూ'. అని దృఢంగా పలికాడు.

అసలు రమేష్ మొదటినుంచి చక్కటి వ్యక్తిత్వం, మంచి సంస్కారం గలవాడు. మాటకి—మనిషికి విలువనిచ్చే రకం. నేనేం అమ్మాయిని చేసుకోమని బలవంతం పెట్టలేదు. తనకిగా తానే ఈ విషయం ప్రస్తావించాడు. తన అభిప్రాయం వెల్లడించాడు. ఇంక ఆశ పెట్టుకోకుండా నమ్మకుండా ఎలా వుండగలం ? అందుకే ఆ వెంకట్రామయ్య గుమ్మం కూడా ఎక్కకుండా వచ్చేశాను. మరి ఇంతకీ నువ్వేమంటావ్ ?'' అన్నాడు భార్యకేసి చూస్తూ రామ్మూర్తి.

సీతమ్మకు కూడా భర్త చెప్తున్నదంతా వింటుంటే ఆనందంతో నోటమాట రాలేదు. అదంతా ఓ కథలాగో... కలలాగో తోచింది. అంతా అయోమయంగా అన్పించింది. కళ్ళముందుకూతురుమెదిలింది.ఇంతకీ దీనికిఎక్కడ రాసివుందో!... పూర్లోని ఉప్పురాయికి పూరి చివరి వుసిరికాయకి జత. దైవఘటన ఎలా వుంటే అలా జరుగుతుంది. అనుకుంది మనసులో.


''నేను అనటాని కేముంది? అంతా అమ్మాయి అదృష్టం ఎలాగుంటే అలాగ జరుగుతుంది. ఏదో ఒక్కగానొక్క పిల్ల. అయినందుకు దాని జీవితం ఓ సక్రమమయిన మార్గాన పడితే అంతే చాలు'' అంది.

''అదికాదు సీతా! రమేష్‌పై నీ అభిప్రాయమేమిటి ?'' అన్నాడు.

''రమేష్‌కేం ? అన్ని విధాల యోగ్యుడు. మన వూహలకి కూడా అందని స్థాయిలో వున్నాడు. యింకా అతని తమ్ముడు తలబిరుసు మనిషికాని ఇతను చాలా నెమ్మదస్తుడు. మర్యాదస్తుడు. నిజంగా అతను మన అల్లుడుఅయితే మనంతఅదృష్టవంతులు ఎవరూవుండరు'' అంది సంతృప్తిగా సీతమ్మ.

* * *

తల్లి, తండ్రి హాల్లో కూర్చుని చెప్పుకుంటున్న మాటలన్నీ సంధ్య కర్ణపుటాలు తాకి మనసులో సంగడి చేశాయి. ''రమేష్''



రూపం ఆమె మనోనేత్రం ముందు నిలిచి కలవరపెట్టసాగింది. హృదయపు అట్టడుగు పొరల్లో నలిగిపోతున్న మమత — అనురాగం ఒక్కసారిగా మనసుని పెల్లగించుకుని పైకి వచ్చి పొంగి పొర్లాయి.

అతను తమ యింటికి ట్యూషనుకి వచ్చినప్పటి రోజులు కళ్లముందు మెదిలాయి...... ట్యూషన్‌కి వచ్చినప్పుడల్లా తనతో ఏదైనా కల్పించుకుని మాట్లాడేవాడు. ఎంతో తిరాధనగా చూసేవాడు. "సం...ధ్యా" అన్న ఆ రెండు అక్షరాల్లో ఎంతో ఆపేక్షని నింపుకుని పలకరించేవాడు. అప్పట్లో తనకి రమేష్‌పై ఒక విధమైన అనురాగం ఏర్పడింది. అతని పట్ల గొప్ప ఆరాధన భావం జనించింది. కాని దాన్ని పెంచుకోడానికిగాని, బహిర్గతం చెయ్యటానికిగాని తగినంత సాహసం లేకపోయింది. అందుకు కావలసిన వయసూ లేదు.

రమేష్‌తండ్రి పెద్ద గవర్నమెంటుఉద్యోగి. ఇతరత్రా కూడా వాళ్ళ మంచి ఆస్తిపరులు కావటంలో చాలా హోదాగా ఉండేవారు. అంతస్తుల తారతమ్యంవల్ల తన అనురాగ మంతా లోలోనే అణగద్రొక్కేసుకుంది. రమేష్ మీద ఎక్కువ ఆశలు పెట్టుకోలేదు. అతను ప్రత్యేకంగా తనతో మాట్లాడుతాడు. ప్రతీపదంలోనూ ఆపేక్ష వ్యక్తం చేస్తూ, ఆరాధన అంతా కళ్లల్లో ప్రతిఫలింపచేస్తాడు. చాలు. అమాత్రం చాలు... అనుకుని తృప్తి పడేది సంధ్య.

చంద్రుని కోసం కలువకన్నెలు ఎదురు చూసినట్లుగ రోజంతా అతనికోసం, అతని చల్లని చూపుకోసం ఎదురు చూసేది. అది లభించగానే మనస్సంతా అహ్లాదకరంగా తయారయ్యేది.

అతని తమ్ముడు సురేష్! వాళ్లిద్దరూ కవల పిల్లలు. అచ్చుగుద్దినట్లు ఒకే పోలికల్తో ఒకే ఎత్తులో వుండేవారు. రూపు రేఖల్లో అణువంతైనా తేడా లేదు. కాని ప్రవర్తనలో మాత్రం ఇద్దరికీ చాలా తేడాలే వుండేవి. అభిరుచులు కూడా అంతే!

రమేష్ మితభాషి.వినయంగా వుండేవాడు. వత్తయిన క్రాఫ్‌ని అణచి అణచి ప్రక్కకు దువ్వుకునేవాడు. డ్రస్ చేసుకోవటంలోకూడా పెద్ద ఆడంబరతని చూపించేవాడు కాదు. ఎక్కువగా అమ్మాయిల్తో మాట్లాడేవాడే కాదు. అతను మాట్లాడే అమ్మాయి ఒక్క సంధ్య మాత్రమే!

కాని సురేష్ అలాకాదు. వత్తయిన తన క్రాఫ్‌ని నుదురంతా కప్పేలా దువ్వుకుని, సైడ్ లాక్స్‌తో, హిప్పీ స్టయిల్‌తో వుండేవాడు. ఎప్పుడూ బెల్‌బాటమ్స్ వేసుకుని పెద్ద పెద్ద గాగుల్సు చేతిలో పట్టుకుని స్టయిల్‌గా తిరిగేవాడు. ఎప్పుడూ ఏదో ఒక హిందీపాట పాడుతూ వుండేవాడు. తను ఎప్పుడు కనిపించినా చొరవగా పలకరించేవాడు. ఎంత మందిలో వున్నా పలకరింపుగా నవ్వుతూ చూసేవాడు. అటువంటి అతని ప్రవర్తన సంధ్యకి బొత్తిగా నచ్చేదికాదు. రెండుసార్లు ప్రేమలేఖలు కూడా వ్రాసాడు. చదువుకుని చింపేసింది సంధ్య.

ఆ తరువాత రామ్మూర్తి బదిలీ కారణంగా తమ స్నేహం విడిపోయింది. ఇదంతా జరిగికూడా 5, 6 సంవత్సరాలు కావస్తున్నది. మళ్లీ ఇన్నాళ్లకి వాళ్ల ఆచూకీ తెలిసింది. అంతా విధివిలాసం. లేకుంటే ఏమిటి? నాన్న ఒకపనిమీద హైద్రాబాదు, వెడితే ఇంకొకటి జరిగింది. ఇలా జరుగుతుందని ఎన్నడైనా అనుకున్నామా?

అసలు "రమేష్" అంటే తనకి మాటల్లో చెప్పలేనంత ఇష్టం. కాని అతనితో తనకి వివాహం అన్న ఆలోచన వూహాల్లో కూడా రాలేదు. "అతను తన్ని ప్రేమించు తున్నాడు అతనికి నేనంటె ఇష్టం" అన్న అభిప్రాయం ఎంత ధృడంగా అన్పించినా మనసు విప్పి "నన్ను పెళ్లి చేసుకుంటావా రమేష్" అని అడగలేకపోయింది అప్పట్లో. అసలు అలా అడగటం చాలా అల్పత్వంగా, స్నేహం—ప్రేమ అనే పదాలకి గొడ్డలి పెట్టులాగ తోచింది తనకి. రమేష్‌ని ఎప్పుడూ అందని జాబిలి లాగే ఆరాధించింది. కాని తమ చిన్ననాటి చెలిమి ఫలించి తనకి అందదు అనుకున్న జాబిలి అందబోతున్నాడంటే సంధ్యకి మనస్సు ఆనందంతో పుప్పొంగుతున్నది. తమ ప్రేమ యింత బలమైనదా?—

"వివాహాలు నిజంగా దైవనిర్ణయాలే" అనుకుంది. లేకుంటే ఏమిటి? ఎప్పటి స్నేహం తమది? ఈ మధ్య కాలంలో ఎన్ని మార్పులు జరిగాయి? ఎన్ని రోజులు దొర్లిపొయ్యాయి? కాని ఇంకా తను అతని మనసులో నిలిచి వుందనుకుంటే కించిత్ గర్వంగా అనిపించింది సంధ్యకి.బలంగా ఆకర్షణీయంగా వుండే రమేష్ కళ్ల ముందు మెదిలాడు. మత్తుగా కన్నులు మూసుకుంది.

## నమ్మా? నమ్మకపో!

★ భారతదేశంలో 200 రకాల పాములు వున్నాయి

★ ఇటలీలో ఎంతటి నేరస్తురాలైనప్పటికీ గర్భిణీ స్త్రీని జైల్లో పెట్టడం చట్టరీత్యా జరగదు.

★ అర్థరాత్రి 12 గంటలకు జరిగిన ఒక సంఘటనను 12 నిమిషాలలో ఒకడు ఇద్దరికిచొప్పున చెప్పుకుంటూపోతే తెల్లవారకముందే ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ తెల్సిపోతుంది.

★ ప్రపంచంలోని మొట్టమొదటి పత్రిక 1731లో ఇంగ్లీషులో వెలువడింది. దాని పేరు "జంటిల్‌మెన్స్ మేగజైన్"

★ 'ఇండియా' లో 11,329 పత్రికలు ప్రచురింపబడుతున్నాయి. వాటిలో 3,608 వార పత్రికలు, మిగిలినవి పక్ష, మాస, త్రైమాస, అర్ధసంవత్సర, మరియుసంవత్సర పత్రికలు. రోజూ వెలువడే వార్తా పత్రికలు ఇందులోకి రావు.

★ ప్రఖ్యాత రచయిత 'షేక్స్‌పియర్' కూతురికి చదువనూ, రాయనూ రాదు.

★ జత ఎలుకల్ని ఒక బోనులో పెట్టి సంవత్సరం వుంచితే ఆ జత ఎలుకలు 400 ఎలుకల్ని వుత్పత్తి చేస్తాయి.?!

★ 'మిణుగురు' పురుగు ఎగిరేప్పుడు వుండే కాంతి అది నిద్రించినపుడు వుండదు.

★ మిడత తల నరికేసినా గాని దాని మిగత శరీరం చక్కగా నడిచి వెళ్తుంది

★ పాములాగా 'కుబుసం' విడిచే జీవి 'ఊసరవెల్లి'.?!

— కె. చందర్‌రావు

ఆ తలపులతో ఎంత సేపువుందోతెలియదు.

"అమ్మా సంధ్యా! నాన్నగార్కి నీళ్లు తోడు" అంటూ తల్లి పిలిచిన పిలుపుకి వులికిపడి మెల్లిగా కళ్లు తెరిచింది. దారాలు పక్కకిపెట్టి కలల్లోంచి నడిచి వెడుతున్నట్లుగా పెరట్లోకి కదిలి వెళ్లింది.

అట్లా వెడుతున్నప్పుడు ఆమె నిడుపాటి వత్తయిన జడ భారంగా వీపుమీద కదులాడింది.

* * *

వివాహాలు దైవనిర్ణయాలు. ఆ నిర్ణ

యానికి అనువుగా అన్ని పరిస్థితులు కలిసి వస్తాయి. సంధ్యని తన కోడలుగ చేసుకోవటానికి విశ్వనాథంగారికి పెద్దగా అభ్యంతరం లేకపోయింది. చేసుకొనేది కొడుకు. అతడు మనసారా ఇష్టపడ్డాడు. కట్నం తీసుకోవటం అతని ఆశయానికి విరుద్ధం. కొడుకు పెళ్ళి అతని ఇష్టప్రకారం జరిపించటం తండ్రిగా తన విధి..

సంధ్య గుణవంతురాలు చిదిమి దీపం పెట్టుకోవచ్చు. ఆ అమ్మాయిని చేసుకున్నందువల్ల కొడుకు జీవితం సుఖప్రదమవుతుంది అనుకున్నారు.

ఏవిధమైన అడ్డంకులు లేకుండానే సంధ్యా – రమేష్‌ల వివాహానికి ముహూర్తం నిర్ణయమైంది,

అన్నగారి వివాహం అన్న సంగతివిని సురేష్ సంతోషించాడు. కాని వధువు రామ్మూర్తి మాస్టారి అమ్మాయి "సంధ్య" అనగానే అతని వదనం క్షణంలో వివర్ణమైంది. ఎప్పటి సంధ్య ? ఎన్నాళ్ళ తమ పరిచయం ?

ఆరోజుల్నాటి స్మృతులు జ్ఞాపకానికి వచ్చాయి !......

... నిజం చెప్పాలంటే అన్నయ్యే అన్నమాట ఏమిటి ? తానూ సంధ్యని ఎంతగానో ప్రేమించాడు. ఆరోజుల్లో తనూ

# జీవన సంధ్య

ఆమెకి ఎంతో దగ్గర కావాలని తాపత్రయపడ్డాడు. తెలిసీ తెలియని మనసు విరిసీ విరియని వయసు "ప్రేమ" అంటే ఏమిటో అప్పుడే తెలిసి వస్తున్న శుభ సమయంలో తన మనసు సంధ్యపై లగ్నం అయ్యింది.

కాని సంధ్య తన అన్న రమేష్‌తో మాట్లాడినంత చొరవగా, ప్రేమగా తనతోటి వ్యవహరించేది కాదు. అక్కడికి తను అభిమానం చంపుకుని మనసు విప్పి రాసిన ప్రేమలేఖల్ని సయితం తన ఎదురుగానే చింపేసి అవమానపరిచింది. ఆవిషయం తను ఈ జన్మకి మరిచిపోగలడా!?

తరువాత వాళ్ల బదిలీ కారణంగా తమ స్నేహం విడిపోయింది. ఆస్నేహం అక్కడితో ముగిసిందనే అనుకున్నాడు. ఒక విధంగా రమేష్‌కి సంధ్య దూరం కావటం చూసి ఆనందించాడు. తన్ని తిరస్కరించిన సంధ్యకి ఆపాటి ప్రాయశ్చిత్తం కావాల్సిందే అనుకున్నాడు!

కాని ఇదేమిటి? తిరిగి ఇన్నాళ్లకి మళ్లీ అన్నయ్య ఆ సంధ్యనే చేసుకోవటమా ? చిన్ననాటి వారి చెలిమి చిగురాకు తొడిగి పుష్పించబోతోంది. అయితే ఇన్నాళ్ల నుంచి వారిద్దరి మధ్య స్నేహం అంతరించి పోలేదా ? ఎలా జరిగింది ఇదంతా ? చాలా చిత్రంగా వుంది. అనుకున్నాడు విభ్రాంతిగా.

అయినా సంధ్య వాడిలో ఏం చూసింది? రమేష్ అంటే ఆమెకి మొదట్నుంచీ అభిమానమే ! తనలోలేని ఆకర్షణలు, ప్రత్యేకతలు వాడిలో ఏమున్నాయి గనుక ? నిరంతరం హాస్పటల్‌లో రోగులమధ్య పడివుండే వాణ్ణి చేసుకుని ఏం సుఖపడదామనుకుంది ? తనలోలేని అందాలు వాడిలో ఏం చూసింది ? ఒకే పోలిక! ఒకే రక్తం! ఒకే తల్లి కన్నపిల్లలు! ఒకే మూసలోంచి వచ్చిన రూపాలు తాము! అయినప్పుడు అన్నయ్యలో గల ఏ ఆకర్షణకి ఆమె లొంగిపోయింది ?" అని తనలో తాను మథన పడ్డాడు. లేనిపోనివేవో కల్పించుకుని అనవసరంగా ఆవేశపడ్డాడు. అర్థంలేని ఆలోచన్లతో తన్నితనే కించపరచుకున్నాడు. గిల్టీగా ఫీలయ్యాడు.


తను, అన్నయ్య ఒకే రూప లావణ్యాలుగల ప్రతిబింబాలు అనే అనుకున్నాడు గాని అన్నయ్యలో బాహ్యసౌందర్యంతోపాటు అంతఃసౌందర్యం కూడా వుందని, అతని సడవడే పలువుర్ని ఆకట్టుకుంటుందని ఆలోచించలేకపోయాడు. సంధ్య కూడా అతని వ్యక్తిత్వానికే తలవొగ్గిందని అనుకోలేక పొయ్యాడు.

అనవసరపు ఆలోచన్లతో మనస్సుని కలుషితం చేసుకున్నాడు. తన్ని తిరస్కరించిన సంధ్య... తన అన్నయ్యని ప్రేమించింది!తను మనసుపడ్డ అమ్మాయి తన అన్నయ్యకి అర్థాంగి కాబోతున్నది! ఇంతకంటే నరకం ఇంకెక్కడ వుంటుంది? అనుకున్నాడు ఆవేశంగా. అతని కళ్లు బాధతో పదునుగా కదిలాయి. తల విదుల్చుకుని అశాంతిగా కుర్చీలో వెనక్కి వాలాడు భావి ఇంజనీర్ సురేష్ కుమార్ !

* * *

అనుకున్నవి అన్నీ సవ్యంగా జరిగిపోతూ వుంటే వుంటే కాలం ఇట్టే గడిచి పోతున్నట్టుగా అనిపిస్తుంది.

సంధ్యా-రమేష్‌ల వివాహం జరిగి మూడు నెలలు కావస్తున్నది. కాని సంధ్య ఇంకా కాపురానికి వెళ్ళలేదు. ఒక నెల అత్తగారి ఇంటవుండి తిరిగి పుట్టింటికివచ్చేసింది. దానికి కారణం ఇంకో నాలుగు నెలల్లో రమేష్‌కి ఎం. డి. పూర్తికావస్తున్నది. పైగా అతను ప్రస్తుతం హాస్టల్‌లో వుంటున్నాడు. కనుక



న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 17వ బహుమతి ప్రదానోత్సవంలో అత్యుత్తమ శ్రేణికి చెందిన ముద్రణ, డిజైన్‌లకి ఆంగ్ల మాసపత్రిక స్పాన్‌కు, వార్షిక సంచిక స్పాన్‌ఫొలజీకి లభించిన జాతీయ అవార్డులను భారత ఉపరాష్ట్రపతి శ్రీ బి.డి. జత్తి భారతదేశంలోని అమెరికా సమాచార శాఖ అధికారి శ్రీ ఆర్‌జర్ట్ ఇ. హెంసింగ్‌కి అందజేస్తున్న దృశ్యం. భారత ప్రభుత్వం ఇచ్చే జాతీయ అవార్డులని ఏడింటిని స్పాన్ అందుకున్నది. అంతేకాక ప్రతిఏడూ ఆలిండియా మాస్టర్ ప్రింటర్స్ సంఘంవారు అత్యుత్తమస్థాయి ముద్రణకి ఇచ్చే అవార్డు రెండు సార్లు స్పాన్‌కి లభించింది.

ఆ చదువు పూర్తి అయ్యాక సంధ్యని కాపురానికి పంపాలని పెద్దలు నిశ్చయించుకున్నారు. పైగా అదే టైములో సంధ్యకి బి. ఎ. పరీక్షలు జరగనున్నాయి. కనుక ఉభయత్రా మంచిదని ఆవిధంగా నిర్ణయించారు. అవును మరి. సంసారానికి—చదువుకీ చుక్కెదురు !

కాని దంపతుల ఇద్దరి మధ్యా వుత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూనే వున్నాయి. రమేష్ వీలునిబట్టి అప్పుడప్పుడు అత్తవారింటికి వచ్చి సంధ్యతో ఓరాత్రి గడిపి వీలుని బట్టి వెళ్లిపోతున్నాడు. కాని వెంటవెంటనే వుత్తరాలు వ్రాయటంలో మాత్రం సంధ్యదే బాధ్యత ఎక్కువ. ఎందుకంటే రమేష్‌కి ఎక్కువగా వుత్తరాలు వ్రాసే అలవాటులేదు. పైగా ఇప్పుడు క్షణం తీరికలేకుండా సతమతమవుతున్నాడు. అందుకని తను వీలునిబట్టి వ్రాస్తాడు కాని సంధ్యమాత్రం తరచూ వ్రాయాలని షరతు పెట్టాడు.

పగలంతా డ్యూటీ. రాత్రి అయ్యేసరికి చదువు. ఎక్కడి టైము చాలటంలేదు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క క్షణంలాగ అనిపించుతోంది. నిరంతర పరిశ్రమతో నలిగిపోతున్నాడు ఎక్కడి టైము సర్దుబాటు కావటంలేదు. సంధ్యపై మనసుపోయినప్పుడు కన్నులు బరువుగా మూతలు పడతాయి. మనసుకి మత్తు ఆవరిస్తుంది. బలవంతాన కళ్ళుతెరిచి పుస్తకంపై దృష్టి నిలుపుతాడు. "ఈ వెధవ పరీక్షలు తొందరగా అయిపోతే బాగుణ్ణు. హాయిగా సంధ్యని తెచ్చుకోవచ్చు" అని ఆత్రపడుతున్నాడు.

ఇక్కడ సంధ్య పరిస్థితి అందుకు పూర్తి విరుద్ధం. ఒక్కొక్కరోజు ఒక్కొక్క యుగంలాగ గడుస్తున్నది. నిరంతరం అతని తియ్యని తలపులతో కాలం దొర్లించుతోంది.

సంధ్యనుంచి వుత్తరం వచ్చినరోజు రమేష్‌కి మరీ మరీ మనసు సోలిపోతుంది. రాకపోతే రాలేదన్న ఆరాటం ! ఇద్దరిమధ్యా ఇలా గడుస్తున్నది కాలం.

అయినా సంధ్యవైపు మరీ మనసు పరుగులుతీస్తే ఇంక వుండలేక రమేష్ అప్పటికప్పుడు అనుకుని బయలుదేరి ఓరాత్రి సంధ్య దగ్గర గడిపి ఆమర్నాడు చీకట్లు విడకుండా బయలుదేరి డ్యూటీ టైముకి వచ్చేస్తాడు.

రమేష్ రాకకోసం సంధ్య ఎదురు చూస్తుంది.



వాణ్ణి నమ్మకు గురూ ! లాట్రీలో ప్రైజొచ్చిందని కోస్తున్నాడు ...

సంధ్యావాళ్ళ పెరట్లోవున్న జాజిపందిరి సాయంత్రం అయ్యేసరికి దోసిళ్ళ కొద్దీ పూలని పరుస్తుంది. ఆ పూలన్నింటిని ఓపిగ్గా కోసి దోసిలినిండా పోసుకుని మత్తుగా కన్నులు అరమోడ్చుకుంటుంది. ప్రతీ పువ్వులోనూ రమేష్ మోహనరూపం కదులాడుతూ ఆమెని మైమరపిస్తుంది. అట్లా ఆ పువ్వుల్లోకి చూస్తూ గంటలకొద్దీ గడిపెయ్యమన్నా గడపకలదు సంధ్య.

ఆ జాజిలన్నింటిని కలిపి పెద్ద దండ కడుతుంది. ఆ నాలుగు మూరల చెండుని తన పెద్దజడలో అమర్చుకుంటుంది. అద్దంలో చూసుకుంటూ...

"ఈవాళ తనువస్తే బాగుణ్ణు ...
ఈవేళ తను వస్తే బాగుణ్ణు ..."

అనుకుంటుంది రోజు. అలాటి రోజుల్లో ఏదోఒకరోజు నిజంగానే వచ్చేస్తాడు రమేష్.

* * *

రమేష్ రూమ్‌లో కూర్చుని చదువుకుంటున్నాడు. ఇంతలో వార్డుబాయి ఫోన్ వచ్చిందనిచెప్తే లేచివెళ్లి రిసీవ్‌చేసుకున్నాడు.

"హలో...హలో..." అవతల్నుంచి సురేష్ మాట్లాడుతున్నాడు.

"నేను అన్నయ్యా సురేష్‌ని" అన్నాడు వుత్సాహంగా.

"నేను వచ్చి రెండు రోజులైంది. మీ హాస్టలికి వస్తే నువ్వు వూరికి వెళ్లావన్నారు. ఇక్కడ హోటల్‌లోదిగా." అంటూ వివరంగా తాను హైద్రాబాదుకి ఎందుకు వచ్చింది చెప్పాడు.

రమేష్ తమ్ముడు చెప్పిందంతా విని, ఆప్యాయంగా క్షేమ సమాచారాలు అడిగాడు. తను భార్య దగ్గరికి వెళ్లినట్టు చెప్పి "ఇంకా హోటల్‌లో ఎందుకు హస్టల్‌కి వచ్చెయ్యి" అన్నాడు.

"ఓ.కె" అని ఫోన్ పెట్టేశాడు సురేష్. ఎందుకో క్షణంలో సురేష్ మనసంతా అల్లకల్లోలంగా అయ్యింది. ఫోన్ చేసినప్పుడున్నంత వుత్సాహం ఫోన్ పెట్టేశాక లేదు.

అనాలోచితంగా కిటికీ దగ్గరికి వెళ్లి బయటికి చూస్తూ నిల్చున్నాడు. జేబులోంచి సిగరెట్ తీసి వెలిగించి ఆలోచనలో పడ్డాడు ...

... సంధ్యని చూట్టంకోసం, ఆఫ్టరాల్ ఒక్క రాత్రికోసం అన్నగారు అంతదూరం పనిగట్టుకుని వెళ్లాడంటే అతనికి ఈర్ష్యగా వుంది. అంతవరకు వురకలు వేసిన వుత్సాహం చచ్చిపోయింది. ఎంత లేదన్నా అన్నగారి ప్రయాణానికి ముప్ఫయి నలభయి రూపాయల ఖర్చు. ఒక్కరోజు కోసం ! అదే తను ఖర్చు చేస్తే తల్లితండ్రి తిడలారు. డబ్బు జల్సాలకి ఖర్చు చేస్తున్నానని ఆరోపిస్తారు. కాని అన్నయ్య ఖర్చుపెట్టేది మాత్రం దుబారా కాదు. అసలు మొదట్నుంచి అంతే. అన్నయ్య అంటే నాన్నకి అమ్మకి కూడా ఆపేక్ష ఎక్కువ. నాకంటే ఒక్క గంట ముందు పుట్టిన భాగ్యానికే వాడు ఇంటికి పెద్దకొడుకు అయిపోయాడు. కాగా శ్రద్ధగా చదువుతాడని, సినిమాలకి షికార్లకి తిరగడని వాళ్లకి మక్కువ. కానీ మరీ అంత చచ్చురకంగా వుండటం తనకి చాతకాదు. నేను పది రూపాయలు ఖర్చుపెట్టినా వాళ్ల దృష్టిలో వంద రూపాయలు ఖర్చుపెట్టినట్లే వుంటుంది. కాని ఇప్పుడు అన్నయ్య ఖర్చుపెట్టేదంతా డబ్బుకాక మరేమిటి ? ఒక్క రోజు కోసం ఆఫ్టరాల్ ఒక్క రాత్రి కోసం అంత దూరం పడిపోకపోతే ఏం మునిగిపోయింది? ఓ పది రూపాయలు పారేస్తే ఆపాటి ఆనందం ఈ హైదరాబాద్‌లో దొరక్కపోయిందా? హుం.. సంధ్య ! ఎవరీ సంధ్య ! నా ప్రేమని తిరస్కరించి నా లేత మనస్సుని గాయపరిచిన సంధ్య అన్నయ్యపై అమృతం కురిపిస్తున్నది. వాడి మనస్సులో మల్లెలు పూయిస్తున్నది. తనలో ఏముంది లోపం? ఎక్కడుంది అపశృతి—

"అబ్బా..."— కాలిన సిగరెట్ పెదవుల కంటుకుని చురుకమెట్టింది.

సిగరెట్ ముక్క పారేసి పెదవులు చూపుడు వ్రేలితో రాచుకుంటూ అన్యమనస్కంగా గదిలో పచార్లు చేస్తూ డ్రస్సింగ్ టేబిల్ ముందుకి వచ్చి నిలిచాడు.

(ఇంకావుంది)

(గత సంచిక తరువాయి)

ఎదురుగా వున్న నిలువుటద్దంలో ఇంకో సురేష్ నిలిచాడు. అత్యంత ఆధునికంగా సమ్మోహనంగా వున్నదా రూపం !... నిలువెత్తు భారీ విగ్రహం. నుదుటి మీదికి వాలిన క్రాపు. కొంటెతనం ప్రతిఫలించే చురుకైన కళ్ళు. మెత్తగా అద్దుకోవాలనిపించే పెదవులు......ఈనాటి సినిమా హీరోలని తలదన్నేలా వున్నదా రూపం. షర్టుకున్న పై బొత్తములు విడివడి ఛాతీ విశాలంగా కనిపిస్తున్నది. గుండెలమీద ఒత్తుగా పరుచుకున్న జుత్తుని చేత్తో రాచుకుంటూ వచ్చి సోఫాలో కూర్చుని కాలింగ్ బెల్ నొక్కాడు.

మరు నిముషంలో హోటల్ బాయి పరుగు పరుగున వచ్చి నిలిచాడు.

"చూడు. నేను రూమ్ ఖాళీచేస్తున్నాను. బిల్ తెచ్చిపెడతావా ?" అన్నాడు.

"జీ... సాబ్" అని వెనుతిరిగిన వాణ్ణి మళ్లీ పిలిచి "ఇదిగో ముందు నా సామానంతా ఆ సూట్‌కేసులో సర్ది పెడతావ్?" అంటూ పర్సులోంచి ఓమూడు రూపాయలు తీసి వాడికి "బక్షీష్" ఇచ్చాడు

సంతోషంతో ఆ కుర్రాడు చకచకా హాంగర్‌కి వున్న బట్టలు తీసి సర్దటం మొదలు పెట్టాడు.

మరో పావుగంటకల్లా హోటల్ వదిలి రోడ్డుమీదికి వచ్చి ఆటో ఎక్కాడు సురేష్. సురేష్‌కి కాలేజి సెలవులు వచ్చినప్పుడల్లా హైద్రాబాద్‌కి వచ్చి అన్నగారి హాస్టల్‌లో ఓ రెండు రోజులు గడిపి ఆ తరువాత దగ్గర్లోనేవున్న తమ వూరికివెళ్లటం మామూలే!

అన్నదమ్ము లిద్దరూ ఆప్యాయంగానే వుంటారు. తమ్ముడు కాస్త దుడుకు స్వభావంలో ఏదైనా మాట జారినా రమేష్ సర్దుకుపోతాడు సురేష్ స్వభావం చాలా చిత్రమైంది అంతట్లోనే కోపం వస్తుంది. ఆ కోపానికి తగినంత కారణంకూడావుండదు.

ఆసమయంలో ఎవరూ రెచ్చగొట్టకుండా వుంటే తనంతట తనే తగ్గిపోతాడు. పుట్టిన్నుండి ఆపేక్షకూడా అలాగే పుట్టుకొస్తుంది. నిజంచెప్పాలంటే అతను ఎంత మంచివాడో అంత చెడ్డవాడు కూడా !

చేతిలో సూట్‌కేస్‌తో లోపలికి వస్తున్న తమ్ముణ్ణి చూడగనే రమేష్ ఆప్యాయంగా చెయ్యి అందుకుని లోపలికి తీసుకువెళ్లాడు. కాస్సేపు ఇద్దరూ కబుర్లు చెప్పుకున్నారు.

చటుక్కున సురేష్ దృష్టి టేబిల్ మీదవున్న సంధ్య ఫొటోపై పడింది.

"ఒదిన కులాసాగా వుందా?" అన్నాడు

"ఆ... బాగానే వుంది" అని నవ్వాడు రమేష్. అలా అంటున్నప్పుడు అతనికళ్ళలోని వెలుగుని సురేష్ గమనించక పోలేదు.

"వెళ్లిన వాడివి వెంటనే వచ్చేశావే వుండాల్సింది" అన్నాడు.

"ఆ! వీలులేదురా...అసలు టైములేదు" అన్నాడు విసుగ్గా రమేష్.

"ఇంకో రెండునెలల్లో పరీక్షలు ఇప్పట్లో మళ్లీ వెళ్లటం కుదర్దని మొన్న అనుకోకుండా వెళ్ళా" అన్నాడు మళ్ళీ అతనే. మౌనంగా విని వూరుకున్నాడు సురేష్. ఆతరువాత సోదరులిద్దరూ కబుర్లు చెప్పుకుంటూ డైనింగ్ హాల్లోకి వెళ్ళారు.

సంధ్యకి బి ఎ. పరీక్షలు దగ్గరికి వచ్చాయి. కాని ఆమెకి తెలియకుండానే ఒకోసారి రమేష్ ఆలోచనల్లోకి జారిపోతుంది. పుస్తకం చేతుల్లోనే వుంటుంది. కాని మనసు మాత్రం భర్త చుట్టూ పరిభ్రమిస్తూ వుంటుంది. ఈ మధ్య సంధ్య రెండు వుత్తరాలకి ఇంకా అతన్నుండి జవాబు రాలేదు.

"పని వత్తిడివల్ల నేను వెంటనే రాయలేకపోయినా నువు మాత్రం తరచూ వ్రాయాలి సంధ్యా. లేకపోతే నాకు చదువు మీద బొత్తిగా కాన్సన్‌ట్రేషన్ చిక్కదు" అన్నాడు రమేష్.

"తప్పకుండా రాస్తాను" అని మాట ఇచ్చింది సంధ్య. అందుకని అతను జవాబు వ్రాయటం ఆలస్యం చేసినా బాధపడదు. సంధ్య. కాని ప్రతిరోజూ అతన్నుంచి వుత్తరం కోసం ఎదురు చూట్టం మాత్రం మానదు.

ఆ రోజు రాత్రి పది గంటలు కావస్తున్నది.

రేడియోలో ఏదో 'నేషనల్ ప్రోగ్రాం' వస్తుంటే వింటూ కూర్చున్నారు రామ్మూర్తి కుటుంబ సభ్యులు.

"టక...టక్...టక్...ట..." తలుపు శబ్దం అయితే లేచివెళ్లి తలుపు తీసింది సంధ్య.

ఎదురుగా భర్త ! రమేష్!... చేతిలో చిన్న హాండ్‌బ్యాగ్‌లో నిలచివున్నాడు. ప్రయాణపు తాకిడికి క్రాఫ్ చెదిరి అలసట సూచిస్తున్నవి. అయినా సమ్మోహనంగా వున్నది ఆ రూపం.

# జీవన సంధ్య

కాకాని కమల

ఆనందంతో ఆమెకి క్షణం నోటమాట రాలేదు. దాహంతో నోరు ఎండుకుపోతున్న మనిషికి కొబ్బరిబొండంలోని తియ్యని నీరు లభిస్తే ఎలా అనిపిస్తుంది ? కేవలం వుత్తరం కోసం నిరీక్షిస్తున్న సమయంలో కోరుకున్న మనిషే వచ్చివేశాడు. ఆనందం కాక మరి ఏమిటి ?

ఆశ్చర్యం నుంచి తేరుకుని, ఆనందం నుంచి తెప్పరిల్లి...

"మీరా.. రండి !" అంటూ ఆప్యాయంగా చేతిలోని బ్రీఫ్‌కేస్ అందుకుంది. కలలోంచి త్రుళ్ళిపడినట్లుగ అయి ఆమెవెంట కదిలాడు.

"అమ్మా" అని సంధ్య పిలుస్తూ వుండగానే సీతమ్మ అల్లుణ్ణిచూచి ఖంగారుగా లేచింది. వాలుకుర్చీలో నడుకున్న రామ్మూర్తి స్ప్రింగ్ ఇచ్చినట్టు లేచి "రావోయి ... అల్లుడూ... రా...రా ! కులాసానా" అంటూ సాదరంగా ఆహ్వానించాడు.

"చూడు సంధ్యా ! నువు అతని వుత్తరం కోసం ఎదురు చూస్తున్నావు. కాని అతనే నీకోసం వచ్చివేశాడు" రామ్మూర్తి మురిపంగా కూతుర్ని చూస్తూ.

తలెత్తిన సంధ్యకి భర్త కొంటెచూపులు గిలిగింతలు పెట్టాయి.

మరో అరగంటకల్లా స్నానంచేసి అత్తగారు పెట్టిన భోజనం ఆరగించాడు.

అతడు తనకోసం ఏర్పాటు చేసిన గదిలోకి వచ్చాడు.

గదిలో పందిరి మంచం. దానిమీద తెల్లటి దుప్పటి. ప్రక్కనే కిటికీలోంచి జాజిపందిరి మీదుగా వస్తున్న చల్లటిగాలి. తెల్లటి చీర... జడలో జాజులతో కవ్విస్తున్న సంధ్య !... ఇవన్నీ కలిసి అతణ్ణి వివశుణ్ణి చేశాయి. మెల్లిగా లైటుఆర్పి కిటికీ దగ్గరికి వెళ్ళి నిల్చున్నాడు.

బయట అంతా వెన్నెల పరుచుకుని వుంది. గుబురుగా విశాలంగా అల్లుకున్న జాజి

పందిరిలో అక్కడక్కగా మిగిలిపోయిన జాజి మొగ్గలు విరిసి వెన్నెల్లో ఇంకా తెల్లగా మెరుస్తున్నాయి. ప్రకృతి అంతా వెన్నెట్లో తడుస్తున్నది. చల్లగాలి మెల్లగా వచ్చి ఆ యువకుని చెంపల్ని తాకింది. కిటికీగుండా చొచ్చుకు వచ్చిన వెన్నెల అగదిలో కూడా కొస్త మేరకి పరుచుకుని వుంది.

అప్రయత్నంగా జేబులోంచి సిగరెట్ తీసి వెలిగించాడు.

సిగరెట్ తాగుతూ పరధ్యానంగా నిల్చున్న అతను సంధ్య రాకని గమనించనే లేదు!

మెల్లగా గాజుల చిరుసవ్వడితో జాజుల పరిమళాన్ని జోడించి, భర్త చేరువకు వచ్చిన సంధ్య మృదువుగా తన చేతిని అతనిభుజంపై వేసింది. కాని అతను ఎప్పటిలా ఆమెవైపుకు చూడకుండా అలాగే నిశ్చలంగా బయటికి చూస్తూ వుండి పొయ్యాడు.

సిగరెట్ కాలుస్తున్న భర్తకేసి క్షణం తెల్లబోయి చూసి........

"డాక్టరుగారికి ఈ అలవాటు ఎప్పట్నించి?" అంటూ అతని పెదవుల మధ్య వున్న సిగరెట్‌ని సుతారంగా తీసి బయటికి విసిరేసింది.

క్షణం తృళ్లిపడి సర్దుకున్నాడు...... "ఓ!... అదా ఈమధ్యనే"

"కొత్తగా ఈ అలవాట్లెందుకు చేసుకోవటం? పైగా డాక్టర్లు" అంది సంధ్య కించిత్ కోపంగా.

ఒక్కసారి సంధ్య కళ్లల్లోకి చూసి పట్టుబడి పోయినట్లు నవ్వి దృష్టి తిప్పుకున్నాడు. తన తప్పు తెలిసివచ్చి కొస్త కంగారుపడ్డాడు.

"లేదు సంధ్యా! ఈమధ్యనే అప్పుడప్పుడు సిగరెట్ తీసుకుంటున్నాను. రెస్ట్‌లెస్‌గా స్టడీస్‌చేస్తుంటే బాగా విసుగ్గా వుంటున్నది. అందుకని కొస్త రిలీఫ్ కోసం" అన్నాడు సంజాయిషీగా.

"ఆఁ... ఇప్పుడు అలాగే వుంటుంది. రేపు వదలలేనంతగా పట్టుబడి పోతుంది." అంది.

"లేదు... ఒక్కనాటికి అలా జరగదు, పరీక్షలైపోతే దానిజోలికి పోనుగా" అన్నాడు. మళ్లీ కిటికీ బయటికి చూస్తూ నిల్చుండి పొయ్యాడు. సంధ్యని చూస్తుంటే అతని మనసులో సంచలనం రేగుతున్నది.


"కిటికీ బయట అంత బాగున్నదా?" అన్నది సంధ్య.

"లేదు." అని కళ్లతో నవ్వుతూ ఆమె కేసి తిరిగాడు.

"సంధ్యా" అంటూ బరువుగా పలికి ప్రక్కకి తిరిగి ఆమె కళ్లల్లోకి చూశాడు.

"ఊఁ..." అంటూ మత్తుగా అతని విశాలమైన ఛాతీమీద వ్రాలింది సంధ్య. అ క్షణంలో అతని హృదయంలోనుండి అనురాగం పొంగి పొరలింది. రెండుచేతులా ఆమెని గుండెల కదుముకుని మోహావేశంలో అందిన చోటంతా ముద్దులు కురిపించాడు. తన బలిష్టమయిన చేతులలో ఆమె వళ్లంతా తడిమి తడిమి తనలోనికి ఇముడ్చుకున్నాడు.

"ఎప్పుడు వచ్చినా ఒక్క పూట కూడా



డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్

వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశీ యంత్రములతో ప్రత్యేకచికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.

దైవ దర్శనం
అసలైనదైవరహస్యాలు తెలుసుకోకుండా రోజు దైవపూజ చేస్తే ఫలితం లేకపోగా, మారిన రోజున కీడు కలుగుతుంది. దైవాన్ని పొందిన వారెందరో వారిప్రియ శిష్యులకు చెప్పిన అనేక దైవ రహస్యాలు 'దైవదర్శిని' పుస్తకంలో ఉన్నాయి అవి తెలుసుకొని మీ భక్తి శ్రమలకుతగ్గ ఫలితాలతో మీబాధలు విముక్తిపొందండి. మూర్తిరచన. ధర రూ 10/- పోస్టేజి రూ 2/-. దేశసేవ. పలూరు2 ఆంధ్రకు వ్రాస్తే మీకో పుస్తకం వి.పి. పోస్టులో వచ్చును.

గోక్కోవాలని అనిపిస్తోందా...???
దురదను నిర్మూలించే


దురదనాశక ఆయింట్మెంటు వాడండి
దురద మరియు చర్మ రోగాల నుండి వెంటనే ఉపశమనం కల్గిస్తుంది. డాక్టర్లు ఎల్లప్పుడూ సిఫారసు చేసే సంతులితమైన఼ ఫార్ములేషన్.
10 మరియు 25 గ్రా. ట్యూబు ప్యాకింగులలో ధారాళంగా లభిస్తోంది.
జండు ఉత్పాదన
3 BROTHERS|TEL

# జీవన సంధ్య

వుండటం లేదు. రేపు భోంచేసి వెళ్లండి" అన్నది సంధ్య.

"కుదర్దు సంధ్యా. ఇప్పటికే చాలా టైం వేస్ట్. నా పరిస్థితి అలాంటిది. ఇంక నీ... కోసం ఈ మాత్రంగా రావటం" అన్నాడు గాఢంగా తనలోనికి ఆమెని చేర్చుకుంటూ.

"... ... ..."

"... ... ..."

వచ్చినప్పుడల్లా అర్ధరాత్రిదాకా ఏవో కబుర్లు చెప్పేవాడు అతడు. ఈసారి మౌనం దాల్చటం, కాస్త అన్యమనస్కంగా వుండటంతో సంధ్యకి కొద్దిగా ఆశాభంగం కలిగింది. చదువు–ప్రయాణం...వీటితో అలసిపోయ్యారేమో అనుకుంది. అయినా వుండబట్టలేక అడిగింది ... "అప్పుడే నిద్ర వస్తోందా ?"

"లేదు."

"మ రి !? ఏ మి టి వచ్చినప్పట్నుంచి చూస్తున్నాను–ఈరోజు ఇంత పరధ్యానంగా వున్నారు" అంది లాలనగా.

మళ్లీ అతనిలో కొద్దిగా సంచలనం చెలరేగింది.

"ఓ !...అదా...ఎందుకో వంట్లో సరిగా లేదు సంధ్యా. చాలా అలసటగా వుంది. గాఢంగా నిద్రపోవాలని వుంది" అన్నాడు.

అతని క్రాఫ్‌లోనికి తన చేతిని ఆపేక్షగా నిమురుతూ మౌనంగా వుండిపోయింది సంధ్య.

మెడిసిన్ చదవటమే చాలా శ్రమతో కూడిన పని. అది పూర్తిచేసి ఎం. డి. చేస్తున్నాడు. నిజంగా ఎంత శ్రమ ? ఎన్ని సాధక బాధకాలకి ఓర్చుకోవాలి ? దానికి తోడు మనసుని పట్టిలాగే ఈ బాంధవ్యమొకటి.

"నిజంగా మగవాళ్లు ఎంత ధీరోధాత్తులయినా, స్త్రీ విషయానికి వచ్చేసరికి ఎంత బలహీనులో కదా !" అనుకుంది. "వెయ్యి సమరాల గెలిచిన వీరుడు కూడా పడతి కౌగిట్లో బందీనే" అన్న నార్లవారి మాట జ్ఞాపకంవచ్చి నవ్వుకుంది.

"మరీ అంత వీలుకాని పరిస్థితుల్లో ఇబ్బందిపడి రావటమెందుకు ? ఇంకో రెండు నెల్లు ఎలాగో గడిపితే అయిపోతుందిగా" అన్నది సంధ్య.

'నిజమే సంధ్యా ! కాని ఎందుకో ఈ మధ్య అస్తమానం నువ్వే తలపుకి వస్తున్నావు. నీ వైపుకి పరుగులెత్తే మనసుని పట్టుకోలేక నీ ... కోసం ... నీ కోసం వచ్చేశాను" అన్నాడు గుసగుసగా.

అతనికి తనపట్ల వున్న అనురాగానికి సంధ్య మనసు వుప్పొంగింది. గడియారం రెండు గంటలు కొడుతూ వుండగా ఆ నవ దంపతులు నిద్రలోకి ఒరిగారు.

ఆ తియ్యనిరేయి కరిగిపోయి తెల తెల వారుతూ వుండగా యథాప్రకారం అతడు లేచి వూరికి వెళ్లిపోయ్యాడు.

తన అలవాటు చొప్పున రామ్మూర్తి వెళ్లి బస్‌స్టాండ్ వరకూ సాగనంపి వచ్చాడు.

* * *

సరిగ్గా ఈ సంఘటన జరిగిన వారం రోజులకి ఓ శనివారంరాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో తలుపు టకటక చప్పుడు అవుతుంటే సంధ్య లేచివచ్చి తలుపు తీసింది.

ఎదురుగా రమేష్ ! నిలువెత్తు విగ్రహం చిరునవ్వులు చిందిస్తూ నిలిచివుంది.

అనుకోని అతని రాకకి ఏలో సిగ్గుమో తెలుసుకోలేనంత ఆశ్చర్యంలోనూ, ఆనందం తోనూ అలాగే కళ్లు వెడల్పు చేసుకుని భర్తని చూస్తూ నిల్చుండిపోయింది సంధ్య. అతన్ని లోపలికి ఆహ్వానించాలన్న ఆలోచనగాని మాట్లాడాలన్న వూహగాని ఆమెకి ఆ క్షణంలో తట్టనేలేదు. ఓ నిమిషం సేపు భార్యకేసి చూసిన రమేష్ చివరికి తనే అన్నాడు......

"ఏమిటి ? ఇంతకీ నన్ను లోపలికి రమ్మంటావా వద్దా ?" అంటూ గౌరవగా భార్య బుగ్గమీద చిటికెవేసి, ఆమె భుజంమీద చేయి వేసి లోపలికి వచ్చాడు.

అప్పటికి ఈ లోకంలోకి వచ్చింది సంధ్య.

"దేవిగారికి అంత ఆశ్చర్యంగా ఉందా నా రాక?" అన్నాడు కొంటెగా రమేష్.

"వుండదా మరి? కనీసం వచ్చే ముందు ఓ వుత్తరం అయినా రాస్తే ఏంపోయింది" అంది చిరునవ్వులో.

రమేష్ నవ్వుతూ అన్నాడు. "అంటే ముందుగా అనుకుని ప్రయాణం పెట్టుకొనే టైమే వుంటే ఒకటేం ఖర్మ పదివుత్తరాలు వ్రాసి వుండేవాడిని. నిజం చెప్పొంటే నా ప్రయాణం సంగతి నాకే తెలియదు." అన్నాడు బూట్లు విప్పుకుంటూ.

"అవును పాపం. ఉత్తరాలు రాయటానికి టైములేని పెద్దమనిషికి ప్రయాణం చేసి రావటానికి టైము దొరుకుతుంది" అంటూ "అమ్మా" అని పిలుస్తూ లోపలికి వెళ్ళింది.

రామ్మూర్తి వూళ్ళో లేడు. సీతమ్మ వారకి వుంది. అల్లుడు వచ్చినపుడు తనకి అటువంటి యిబ్బంది రావటం ఆవిడకి చాలా అవమానంగా అనిపించింది.

"సంధ్యా! నువు ఇప్పుడు నా భోజనం కోసం ఏం ప్రయాస పడకు. ఏది వుంటే అది చాలు. నేను పళ్ళు తెచ్చాను చూడు" అన్నాడు.

భార్య సన్నిధిలో ఎప్పుడు మైమరుద్దామా అని అతని తనువూ మనసూ తపించ సాగాయి. భుజాల మీదుగా బరువైన జడ కదులుతూ వుంటే అటూ ఇటూ తిరుగుతున్న సంధ్యని చూస్తుంటే అతని మనసు ఎంత బంధించినా నిలవనంటున్నది.

అత్తగారిమీద కొంచెం కోపం కూడా వచ్చింది. "ఏమిటో ఈ పెద్దవాళ్ళదంతా చాదస ం. పూర్ సెంటిమెంట్సు వీళ్ళూ! సంధ్యని మాత్రం అలా కటిక చాపమీద పడుకోనియ్యను" అనుకున్నాడు.

అందం. అమాయకత్వం కలబోసిన సంధ్యని చూస్తుంటే అతని హృదయం అనురాగంతో వుప్పొంగి పోతున్నది.

కాని ఆనాటి ఆనందం అతనికి ఎంతో కాలం నిలవలేదు !...?

ఒక రాత్రివేళ సంధ్య హఠాత్తుగా లేచి లడిగింది. ఆసమయంలో అతను సంధ్య మృదువైన చేతుల్ని చెంపలకి ఆన్చుకుని ఆనందిస్తున్నాడు. ఆసమయంలో చటుక్కున ఏదో జ్ఞాపకం వచ్చినదానిలా లేచి కొద్దిగా చేతులమీద వ్రాలి అంది.

"ఇంతకీ మీరు సిగరెట్ కాల్చటం మాని వేశారా లేదా ?" అని అడిగింది భర్త కాలరు సవరిస్తూ.

"అదిసరే ముందిది చెప్పు. నేను సిగరెట్ కాలుస్తున్నానని ఎవరు చెప్పారు ?" అన్నాడు నవ్వుతూ.

"ఎవరు చెప్పారూ !?" అంటూ ఆశ్చర్యం ప్రకటించింది. ఎవరు చెప్పట మేమిటి ? ఆ రోజు స్వయంగా మీరు నా ఎదుటే కాల్చారు కదా !"

"నేనా !" అంటూ విస్తుపోతూ చూచాడు రమేష్.

"అవును మీరే. నన్ను మభ్యపెట్టాలని చూడకండి. బుద్ధిమంతుడిలా ఒప్పేసుకోండి ఇంతకీ ఇంకా కాలుస్తున్నారా మానివేశారా?"

"నేనెప్పుడు కాల్చాను సంధ్యా! నాకసలు అలవాటులేందే !?" అన్నాడు.

"ఊ...లేదా ? క్రిందటిసారి వచ్చినప్పుడు ఈ కిటికీదగ్గర నిల్చుని కాల్చలే...పరీక్షలు. కాన్సన్ట్రేషన్ కుదరక అలవాటు చేసుకున్నానని చెప్పారుగా"

"నే...నా !?" అన్నాడు మళ్ళీ రెట్టిస్తూ విస్మయంగా రమేష్.

"ముమ్మాటికి మీరే...మీరే"

రమేష్ భ్రుకుటి చిత్రంగా ముడిపడింది.

"మొన్న వచ్చినప్పుడంటే..."

"బాగుంది అదికూడా నేనే చెప్పాలా ? క్రిందటి శనివారం."

బలిష్ఠమయిన రమేష్ పిడికిలి మధ్యవున్న సంధ్య చెయ్యిపట్టు సడలింది. చరాలున లేచి కూర్చున్నాడు రమేష్.

"క్రిందటి శనివారం నేను రావటమేమిటి సంధ్యా. ఏమిటి నువ్వంటున్నది ? లేక కలగన్నావా ? నేరాక నేటికి సరిగ్గా నాలుగు వారాలు. అంటే నెల. తెలుసా ! వారం వారం వచ్చే తీరిక నాకెక్కడిది ? ఓ ప్రక్క పరిక్షలొస్తుంటే" అన్నాడు విసుగ్గా.

ఈసారి తృళ్ళిపడటం సంధ్య వంతయింది.

"నాలుగు వారాలా ? కాదు కాదు. క్రిందటి వారమేకదా మీరు వస్త."

"నాన్సెన్స్" అన్నాడు చిరాగ్గా పిడికిలితో పరుపు మీద గుద్దుతూ. సంధ్య మాట్లాడలేకపోయింది. జరిగిందేమిటి ? అతను అంటున్నదేమిటి ? ఆమెకి ఇదంతా ఏదో మాయలాగ గోచరించింది. ఏంచెప్పాలో ఏం చెప్పకూడదో అన్న సందిగ్ధంలో పడింది. క్రిందటి శనివారమే కదా అతను వచ్చివెళ్ళాడు. కాని తను రాలేదంటున్నాడు. తన కళ్ళు తన్ని మోసం చేస్తున్నాయా ? లేక మనసు మభ్యపడుతున్నదా ? అతను చెప్పేది నిజమయితే...మరి ఆ రోజు వచ్చిందెవరు ? ఆమె మస్తిష్కం స్తంభించింది. మతి భ్రమించిన దానిలా భర్తకేసి వెర్రిచూపులు చూస్తూ వుండిపోయింది. ఎట్లాగో గొంతు పెగుల్చుకుని ...


'మీ...రు...మీరు చెప్తున్నది నిజమేనా?" అంది.

"అబద్దం చెప్పవలసిన అవసరం నాకేమిటి ? నువు చెప్పేది నిజమే అయితే ఆ వచ్చింది నేను మాత్రం కాదు" అన్నాడు కర్కశంగా. అంతవరకు నవ్వులు చిందించిన అతని వదనం అంతట్లోకే అప్రసన్నంగా తయారైంది.

ఇద్దరిమధ్యా కొంచెంసేపు మూగరాక్షసిగా మౌనం రాజ్యం చేసింది.

రెప్పలల్లార్చటం కూడా మర్చిపోయి నోట మాట రాకుండా వుండిపోయిన భార్యని జబ్బ పట్టి కుదిపి కుదిపి ఈ లోకంలోకి తీసుకు వచ్చాడు రమేష్.

గుచ్చి గుచ్చి ఆమెని అడిగి అసలు



విషయం తెలుసుకున్నాడు: ఆ లెక్కన ఆరోజు వచ్చింది రమేష్ కానేకాదు. సురేష్ కావచ్చునని తేలిపోయింది.

రమేష్ అసహనంగా పక్క మీంచి లేచి కిటికీదగ్గరికి వెళ్లి నిల్చున్నాడు

అదే నడక! అదే ఠీవి! అదే భంగిమ! కాని అతను తను కాదంటున్నాడు. భగవాన్ ...ఇదెలా సంభవం?

లేచి అప్రయత్నంగా అతని బనీయన్ తొలగించింది. కుడి పక్క అరచేతి వెడల్పున నల్లని పుట్టుమచ్చ. సంధ్యభర్త రమేష్‌కి కుడిప్రక్క సురేష్‌కి ఎడమప్రక్క సరిగ్గా అలాంటి మచ్చే వుంటుంది. వాళ్లు కవల పిల్లలుగా పుట్టినప్పుడు పొట్టకి పక్క భాగంలో చర్మం కలిసిపోయి వుండటంతో డాక్టర్లు ఆపరేషన్ చేసి విడదీశారు. అందు వల్ల అక్కడ నల్లని మచ్చలు ఆనవాలుగ మిగిలిపొయ్యాయి. ఆ గుర్తులు ఒక్కటే వాళ్లిద్దర్ని పరిశుగా గుర్తుపట్టగల తేడా. ఆ లెక్కన ఇప్పుడు ఎదురుగా వున్నది తన భర్త రమేషేనని రూఢిగా నిర్ణయించు కుంది సంధ్య.

అట్లయితే ఆరోజు వచ్చింది... సురే ... భగవాన్!

ఆ నేం గుండెలు క్షణంసేపు కొట్టు కోవటం మరిచిపొయ్యాయి. ఆ నాటి సంఘ టన, అతని ప్రవర్తన మనస్సులో మెదిలింది...

"డాక్టరుగారికి ఈ సిగరెట్ అలవాటు ఎప్పట్నుంచి?.. ..."

"మీ కంఠం అలా బరువుగా వున్నదేం?"

"ఎప్పుడు వచ్చినా సరదాగా ఉండేవారు. ఇవాళ ఇంత మౌనంగా వున్నారేం?"

"అయ్యో! అయ్యో!" అని నుదురు కొట్టుకుంది సంధ్య.

అవును. ఆనాటి అతని ప్రవర్తనలో మార్పు లేకపోలేదు. తను అసలు ఎందుకు గమనించలేకపోయింది? తన భర్త ఎవరో తెలుసుకోలేనంతటి మూర్ఖురాలు ఎలా అయ్యింది? అతను వచ్చాడన్న సంతోషం. ఎప్పుడెప్పుడా అన్న ఆరాటమేగాని విచక్షణా జ్ఞానం లేకుండా ఎలా ప్రవర్తించింది?అసలు? అయ్యో!.........

వేష భాషల్ని బట్టి మనుష్యుల్ని పోల్చుకో గలననే అనుకుంది గాని అంతరంగాన్ని గ్రహించలేని మూఢురాలు ఎలా కాగలిగింది?

# రాలిన ముత్యాలు

శ్రీ సోమసుందర్

పదవి ముద్రనుపొంది, అల్యా
మినము న జెమ్మె తనర్చును;
మానవత పెంపొందు మానిసి
అచ్చమగు మేల్కుంద:మ్మె

## జీవన సంధ్య

కళ్లుండి చూడలేని అంధురాలు అయి పోయిందా?.........

"సురేష్" అలా ప్రవర్తిస్తాడని కల్లో అయినా అనుకుని వుంటే తాను ఎంతో జాగ్రత్తగా మెలిగి వుండేది ఆ మనిషి ఇంట్లోకి రాగానే తన భర్తే అని రూఢిగా తెలిసినా కూడా ముందు ఆ షర్టు బనీను విప్పించి కుడివైపు ఆ నల్లటి ఆనవాలు వున్నదో లేదో శ్రద్ధగాగమనించి ఆ తరువాతే అతనితో మాట్లాడి వుండేది కాని కనీసం వూహల్లోకూడా సురేష్ ఇంతటి నయ వంచకుడని, తన బ్రతుకుతో ఆటలు ఆడు కుంటాడని తను అనుకోలేదు అతనికి తనేం ద్రోహం చేసింది? అనుకున్న దేమిటి? జరిగిం దేమిటి? జరగబోయే దేమిటి? అసలు ఇంతటి విషమ పరిస్థితుల్లోకి తన జీవితం ఎలా చిక్కుకుంది?

తల త్రిప్పి చూసింది. రమేష్ రాయిలాగ కూర్చుని వున్నాడు. ఆ కళ్లల్లో మునుపటి ఆపేక్ష లేదు. ఆప్యాయత అసలే లేదు. "నవ్వు" అంటే ఏమిటో అసలు తెలియ నట్లుగా వున్నాయి ఆ పెదవులు. సంధ్య అతనికేసి చూసిన క్షణంలోనే అతను కూడా ఆమెకేసి చూశాడు కాని ఆ చూపుల్లో మునుపటి సున్నితత్వం లేదు. పనికిరాని వస్తువుకేసి ఎలాచూస్తారు? అలాగచూశాడు. భార్యాభర్తలిద్దరిమధ్య కొన్ని అంగుళాలు కూడా దూరంలేదు. కాని మనసులుమాత్రం కొన్ని వేల మైళ్ల దూరంలో వున్నాయి.

ఎప్పుడూ తెలతెలవారుతూ వుండగా వెళ్లే రమేష్ ఆ రోజు మూడవ ఝాములోనే వెళ్లి పొయ్యాడు!

కన్నీళ్లమధ్య కరిగి పోవటం తప్ప పెదవి కదల్చలేక పోయింది సంధ్య.

"నిజంగా నాకేం తెలియదు ... నాకేం తెలియదు" అనిమాత్రం ఎలాగో అనగలిగింది. కాని రమేష్ ఏమీ జవాబు చెప్పలేదు. అత్తగారు నిద్రట్లోవుంటే, "నేను వెళ్ళానని చెప్పి లేపద్దు" అన్నాడు. పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ నడిచి వెళ్ళిపొయ్యాడు కనీసం వెనక్కి తిరిగి కూడా చూడకుండా అతను చీకట్లో అలా వడివడిగా నడిచి వెళ్ళిపోతుంటే సంధ్యకి హృదయంలోంచి దుఃఖం అలలు అలలుగా తెర్లి వచ్చింది కన్నీళ్ళతో తలుపు దగ్గర అలాగే నిల్చుండి పోయింది. అవిరామంగా అశ్రుధారలు అలా చెంపలమీద జాలు వారుతూవుంటే పంటితో పెదవి నొక్కిపట్టి బాధని దిగ మింగుతూ శిల వేసినట్లు నిల్చుండి పోయింది.

దీనికి పర్యవసానం ఎలా వుంటుందో తల్చుకుంటే రక్తం గడ్డకట్టుకుపోతున్నది.

ఎదురుగా సురేష్ కనుపించితే టపటపా ఆ చెంపా ఈ చెంపా వాయించాలన్నంత ఆవేశం వస్తున్నది. అతనిమీద ద్వేషం లావాలా పొంగుతున్నది. తక్షణం వరంగల్‌కు వెళ్ళి ఆ సురేష్ అన్న మనిషిని నామరూపాలు లేకుండా అంతం చెయ్యాలన్నంత కసి! కాని ఏమిచెయ్యలేని అశక్తతలో, కన్నతల్లికికూడా చెప్పుకోలేని నిస్సహాయతలో లోలోపలే కుమిలిపోసాగింది.

* * *

"అతను అంత చీకట్నే ఎందుకు వెళ్ళి పొయ్యాడే? నన్ను లేపమన్నా లేపలేదమే!" అంటూ తల్లి అడిగినప్పుడు ఏదో సర్ది చెప్పింది తల్లిదండ్రులకి ఈ విషయం తెలిస్తే ఇంకేమయినా వుందా? అసలు నలుగుర్లో తల ఎలా ఎత్తుకు తిరగ్గలరు? అభిమానం, సిగ్గు వున్న ఆడపిల్లలు ఇటు వంటి అవమానాలను ఎదుర్కొని ఎలా ఎదురు నిలవగలరు?

మొన్నటిదాకా తల్లిదండ్రి తన పెళ్ళి ఎలా అవుతుందా అని బెంగపెట్టుకున్నారు. కాస్త ఇప్పుడిప్పుడే హాయిగా వూపిరి పీల్చుకుంటు న్నారు. అటువంటిది తన సంసారం కూలిపో నున్నదంటే వీళ్ళు సహించగలరా? అతి సుందరంగా వాళ్ళు నిర్మించిన తన భవిష్యత్ పునాదుల్తోసహా కదలనున్న దంటే వాళ్ళు భరించగలరా? ఈ ఎదురుదెబ్బకి తట్టుకుని

# కలిమిలేములు

'ధనమూల మిదం జగత్' అంటారు.

ధనంవల్ల సాధించ సాధ్యం కానిది ఏదీ లేదని 'న హి తద్విద్యతే లోకే యదర్థేన న సిధ్యతి' అనే రాజనీతి చెపుతున్నది. అందువల్లనే దరిద్రుడు ఏ పనినీ చెయ్యలేడు. దారిద్ర్యంకంటే మరణమే మేలైనదని

'దారిద్ర్యా న్మరణాద్వా
మరణం మే రోచతే న దారిద్ర్యమ్'

అని అతడు భావిస్తూ ఉంటాడు.

ఇది అందరూ ఎరిగిన విషయమే!

అయినా దీనికి వ్యతిరేకమయిన అభిప్రాయం కూడా లేకపోలేదు. కలిమికంటే లేమియే ఒక్కొక్కప్పుడు మేలని అనిపిస్తుంది.

ధనికులకు తృప్తి ఉండదు. ధనం ఎక్కువగా ఉన్నా ఇంకా సంపాదించాలనే కోరిక ఉంటుంది. "నన్ను నీవు పెంచితే నిన్ను నేను పెంచుతాను" అని ధనం అంటుందని లోకంలో ప్రసిద్ధి. ధనం అధికమైనకొద్దీ మదం ఎక్కువ అవుతుందట. 'ధన మెచ్చిన మద మెచ్చును' అని అనుభవజ్ఞుడైన కవి వాక్కు.




కుబేర పుత్రులైన నలకూబరుడూ, మణిగ్రీవుడూ గొప్ప శ్రీమంతులైనందున దుర్వ్యసనాలకు లోనయి, మదించి, కన్నుగానకుండా ఉండడం చూచి, నారదుడు ధనంవల్ల కలిగే చెడుగును ఈ విధంగా తెలియజేసినట్లు ఉన్నది. ఆ సందర్భంలో పోతన్నగారి పద్యం –

'సంపన్నుం డొరుల గానలేఁడు తనువున్
సంసారమున్ నమ్మి హిం
సింపంజూచు దరిద్రుఁ డెత్తువడి
శుష్కీభూతుడై చిక్కి హిం
సింపం డన్యుల నాత్మకున్ సములుగాఁ
జింతించు నట్లౌటఁ ద
త్సంపన్నాంధుల కంజనంబు వినుమా
దారిద్ర్య మూహింపఁగన్.'

ధనవంతుడు ఇతరులను చూడడు. అతడు తన దేహాన్నీ, తన సంసారాన్నీ శాశ్వతాలని నమ్ముతాడు. ఇతరులను హింసించడానికే చూస్తాడు. దరిద్రుని సంగతి వేరు. అతడు చెడి, చిక్కిపోయి ఉంటాడు. ఎవ్వరినీ హింసించడు. అందరినీ తనతో సమంగా చూస్తాడు. దారిద్ర్యం అనుభవిస్తూ ఉన్నప్పుడే - ఐశ్వర్యంవల్ల కన్నులు కానరాకుండా తిరిగేవారికి కొంత జ్ఞానం కలుగుతుంది. కన్నులు కనబడనివానికి అంజనం పెడితే తిరిగి కన్నులు కనబడే విధంగా ధనవంతుడు సరియైన పద్ధతిలో నడుచుకోడానికి దారిద్ర్యాన్ని అనుభవించవలసి ఉంటుంది.

శ్రీమంతుడై ఉండుటకంటే దరిద్రుడుగా ఉండడమే సర్వవిధాలా ఉత్తమం.

ఇది ధనమదాంధుల విషయమని గ్రహించాలి.

---

నిలవగలరా? భగవాన్!... ఎందుకు? నాలాంటివారి జీవితాల్తో ఎందుకు ఆడుకుంటావ్? అసలు పెళ్ళే అవకపోయిన బాధపడకపొయ్యేదాన్ని. కానింత అపహాస్యంగా ఎందుకు చెయ్యాలి?– అని తనలో తాను కుమిలి పోసాగింది.

భర్తనుంచి ఏదైనా వుత్తరం వస్తుందేమోనన్న ఆశ ఒక్కటే ఆమెని నిలిచేలా చేసింది. అంతగా రాకపోతే తనే రాద్దామని కూడా నిర్ణయించుకుంది. కాని ఏం రాయాలి? ఎలా రాయాలి? అన్న సమస్య ఎదురు నిలిచింది.

అయినా ఆమెకి అంతటి శ్రమలేకుండానే, సరిగ్గా రమేష్ వెళ్లిన నాలుగు రోజులకి పోస్టుమాన్ నుంచి ఓ బరువైన కవరుని అందుకుంది సంధ్య.

కవరు మీద అడ్రస్ స్పష్టంగా లేదు. పైగా ఇంటి నంబరు తప్పు వ్రాసినందువల్ల సకాలంలో చేరక, అయిదారు రోజులు ఆలస్యంగా చేరింది ఆమెకు.

దడదడ లాడే హృదయంతో గదిలోకి వెళ్లి తలుపులు వేసుకుని స్థిమితంగా మంచంపై కూర్చుని కవరు విప్పింది సంధ్య.

* * *

"ప్రియమైన సంధ్యా ...


నిన్ను ఇలాగ సంబోధిస్తున్నందుకు ఏమి అనుకోకు. నాకు ఎందుకో నిన్ను "వదినా" అని పిలవటానికి మనసు అంగీకరించటంలేదు. ఇంతకీ ఈ వుత్తరం వ్రాస్తున్నది ఎవరనుకుంటున్నావ్? రమేష్ ... నీ ప్రియమైన రమేష్ కాదు. నీకు అప్రియమైన సురేష్! వరంగల్ నుంచి రాస్తున్నాడు.

సంధ్యా! నన్ను నీవు క్షమిస్తేనే గాని నాకు జీవితంలో శాంతి లేదు. అసలు విషయం సూటిగా చెప్తాను – ..." అంటూ అతను సుదీర్ఘంగా వ్రాసిన ఆ లేఖ చదువుకునేసరికి సంధ్యకి జీవితం మీద పూర్తి విరక్తి ఏర్పడింది. అంతవరకు భర్త తన్ని కావాలని అట్లా ప్రవర్తించాడేమో అన్న మినుకు మినుకు మంటున్న ఆశాదీపం కాస్తా ఆరిపోయింది. జీవితంలో చీకటి తప్ప ఇంకేది లేదనిపించింది.

సురేష్ రాసిన విషయాలు ఆమెలో పదే పదే గుర్తుకు రాసాగాయి. ... "సంధ్యా! మొదట్నుంచి నేను నిన్ను ఎంతగానో ప్రేమించాను. ఆ సంగతి నీకు తెలుసు. కాని నువ్వు అన్నయ్యనే కోరుకున్నావ్. చివరికి మీ వివాహం అయింది. అన్నయ్య అదృష్టాన్ని చూసి ఓర్వలేకపోయింది నా మనసు. అప్పుడే నాలో ఇటువంటి దుష్ట ఆలోచన మెదిలింది..."

బాధగా కళ్ళు మూసుకుంది సంధ్య!

"అయ్యో! సురేష్...నామీద ఎంత ద్వేషాన్ని పెంచుకున్నావ్? ..." అన్నయ్యకి ఒకరోజు ఫోన్ చేశాను. ఆ మర్నాడు శనివారం. అన్నయ్య నీ దగ్గరికి రావటంలేదని దృఢంగా తెలుసుకున్నాను. మర్నాడు నీ దగ్గరికి బయలుదేరాను. అన్నయ్యకి మల్లేనే హెయిర్ డ్రస్ చేసుకుని, తెల్లటి శ్లాక్ టక్ చేసుకుని అద్దంలో చూసుకున్నాను. ఆరూపం సురేష్ది కాదు. ముమ్మూర్తులా రమేష్దే! కొద్దిగా కమిలిన పెదవులు. కళ్ళల్లో ఏదును మిసహాయిస్తే తేడా ఏంలేదు వెంటనే మీ వూరికి బయలుదేరాను. ప్రయాణం జరుగుతున్నంతసేపు నా మనసు పరిపరి విధాల ఆలోచించి[illegible] ఎన్ని సిగరెట్లు బూడిదచేసి వుంటానో నాకే తెలియదు. చివరికి బస్ [illegible]



మీ యింటి గుమ్మం మెట్లు ఎక్కాక కూడా వెనుతిరిగి పోదామనుకున్నాను. కాని నాచేతులు అప్రయత్నంగా మీ తలుపు తట్టాయి. తలుపు తెరిచి ఎదురుగా నువ్వు నిలిచావు. అప్పుడు నువు నా మనసు తృళ్ళిపడిన సంగతిగ్రహించి వుండవు. అప్పట్నుంచే నాలో విపరీతమైన సంఘర్షణ మొదలయింది. ఎప్పుడూ నిశ్చింతగా, వున్నంతలో హాయిగా జాలీగా వుండే నా బ్రతుకులో శాంతి కరువైంది......''

సంధ్య ఆవేదనతో గుండెలు రాచుకుంది. అవును సురేష్! నీ తృళ్ళిపాటును గమనించ లేదు. అందుకే నా బ్రతుకు త్రుళ్ళిపోయింది. నాకు మాత్రం శాంతి ఎక్కడిది? ఇంక నాకు అది ఎలా లభ్యమవుతుంది ? అనుకుంది అశాంతిగా... ... ...

''ఆ రాత్రి చాలాసేపటివరకు నిన్ను తాకటానికి సందేహించాను. అప్పుడు సయితం నిజం చెప్పి క్షమించమని వెనుతిరిగి పోదామనుకున్నాను. నాలో రగిలే తీవ్ర సంచలనానికి నా మనసు తట్టుకోలేక పోయింది. దొంగతనం, తప్పు అని తెలిసి తీరా ఆ పని చేస్తూ పట్టుబడి పోవటం అవివేక మనిపించింది. ఏదో అశక్తత నన్ను బంధించి వేసింది. నాలో మానవత్వం నశించింది. నా భుజంమీద చెయ్యివేసి జాజుల పరిమళంతో నన్ను చేరిన నువ్వు నాకు పరాయిగా, సోదరున్నిభార్యగా అనిపించలేదు. అంతే!......''

ఇంక చదవలేక పోయింది సంధ్య. వెక్కి వెక్కి ఏడ్చింది. ఆ వుదృతం తగ్గాక మళ్ళీ దృష్టి

## జీవన సంధ్య

లేఖపై కేంద్రీకరించింది. ఎంత చదివితే మాత్రం ఏముంది? ఆ పది పేజీల వుత్తరం యొక్క సారాంశంఒక్కటే. తను అవివేకంతో చేసిన పనికి క్షమించమని. పదేపదే వ్రాశాను. అతనిలో మనశ్శాంతి కరువైందిట! అసలు అంత వెధవపని ఎలా చేశానా? అని పదేపదే బాధపడుతున్నాడట! జరిగిన అనర్థానికి సిగ్గుపడుతున్నాను. నీ దగ్గర్నుంచి వచ్చిన తరువాత చచ్చిపోవాలనిపించిన క్షణాలు ఎన్నో అని వ్రాశాడు.

''సంధ్యా! పశ్చాత్తాపంతో నా మనసు దహించుకుపోతున్నది. ఇక ముందు ఏ అనర్థాలు జరగకుండా వుండాలంటే ఈ నిప్పును నువ్వు నేను గుండెల్లో దాచుకుందాము. ఈ సంఘటనని పూర్తిగా మర్చిపో. ఈ విషయం అన్నయ్యకు తెలిస్తే పరిణామాలు ఎలా వుంటాయో వూహించలేకుండా వున్నాను. నీకోసం, నాకోసం, అన్నయ్య కోసం. ముఖ్యంగా అన్నయ్యకోసం. ఈ విషయం తెలిస్తే అన్నయ్య నిశ్చింతగా బ్రతగ్గలడా ? వాడసలే టూసెన్సిటివ్. సంధ్యా! నేను కోరుకునేదీ ఒక్కటే. నామూలాన నీజీవితం పాడుకాకూడదు.నాపాపానికి నేనే ప్రాయశ్చిత్తంచేసుకుంటాను. ఒకవేళ అన్నయ్యకి ఈ విషయం తెలిస్తే నన్ను క్షమించమని వాడికాళ్ళు పట్టుకుంటాను. నాతల తెగ్గోసి ఆరక్తంతో అన్నయ్య పాదాలు అభిషేకం చేస్తాను. అంతే గాని నీ జీవితం పాడుకావటానికి వీల్లేదు. మీరిద్దరూ కలతలు లేకుండా సుఖంగా బ్రతకాలి. ఇంకోమాట కూడా చెప్తున్నాను ఒకవేళ...ఒకవేళ అన్నయ్య నిన్ను స్వీకరించని పక్షంలో నీకు నేనున్నాను. అంతేగాని నీ జీవనంత వాడిపోనివ్వను. ఇదంతా కుట్రపన్ని చేశానని నీవు దయయుంచి అపోహపడవద్దు. కుండెడు పాలని విరచటానికి విషపుచుక్క చాలు అన్నట్లు నేను చేసిన ఓ దుష్టపనికి నన్ను పూర్తి దుష్టుడిగా అనుమానిస్తే సహించలేను. ఈ సురేష్ హృదయంలోనూ అమృతం వుంది. నీ రమేష్ రక్తం పంచుకుని పుట్టినవాడే వీడూనూ. ఒక బలహీన క్షణంలో నేను చిత్తశుద్ధి లేకుండా చేసిన పనిఅది. అందుకు పదిజన్మల వరకూ బాధపడేటంతటి శిక్షే పడింది నాకు. ఈ విషయం అన్నయ్యకి తెలియకూడదు, అన్న ఆత్రతతోనే ఆలోచించి చివరికి తెగించి నీకు రాస్తున్నాను. నీవు నన్ను క్షమించాలి...''

అంతవరకు గుండెల్ని చిక్కబట్టుకున్న సంధ్య ఇంక దుఖోద్వేగానికి తట్టుకోలేక పోయింది. బాధతో కుప్పలా కూలిపోయింది. మనసంతా అల్లకల్లోలంగా, అస్తవ్యస్తంగా తయారైంది.

మూడురోజుల క్రితం భర్త అలా మొఖం చిట్లించుకుని నిర్లక్ష్యంగా తన మొఖం చూడటంకూడా ఇష్టంలేనంత అసహ్యంతో వెళ్ళిపోయి నప్పట్నుంచి ఆమె హృదయంలో విషపు జ్వాలలు రగులుకుని దగ్ధం చేస్తున్నాయి. లోలోపల కరుడుగట్టిన దుఖాన్ని దాచుకుని పైకి గంభీరంగా తిరుగుతోంది. ఈరోజు ఆ గంభీరత సడలిపోయింది. బేలగా వుత్తరాన్ని చేతులమధ్య పెట్టుకుని కన్నీరు మున్నీరుగా విలపించింది.

సురేష్ ! ఏం పనిచేశావు సురేష్? క్షమించాలా నిన్ను ? ఇది క్షమించేంతటి చిన్న తప్పా ఇది ? మీ అన్నయ్య నిన్ను క్షమించవచ్చు నేను నిన్ను క్షమించవచ్చు కాని మీఅన్నయ్య నన్ను క్షమిస్తారా ? లోకం నన్ను క్షమిస్తుందా ? నన్ను చూసి పదిమందీ నవ్వుకోరా ? ఒక అపవిత్రురాలిగ నన్ను వెలివెయ్యరా ? నీ ఈ అవివేకపు పని మా జీవితాల్ని బలితీసుకోకుండా వుంటుందని ఎలా అనుకున్నావు ? నిప్పుని దాచిపెట్టటం సాధ్యమయ్యేపనా ? ఎప్పటికైనా అది దగ్ధం చెయ్యదా ?

ప్రేమనుంచే ద్వేషం జనిస్తుందని అనుకోలేక పోయావు. [illegible] అన్యాయ్య స్వీకరించని పక్షంలో నాకు నీవున్నావని అంటున్నావా ? ఈ సంధ్యని ఎంత తేలిగ్గా వూహించావ్ సురేష్ ? ఏదో ఒక విధంగా బ్రతకడమేనా ముఖ్యం ? నీతి, నియమం, మనసు, మమత ఇవేమీ అక్కర్లేదనుకున్నావా ?

కాబోయే ఇంజనీరువి! విరిగిన వంతెనలను కలుపుతావు. పెద్ద పెద్ద నదులపై ఆనకట్టలు నిర్మిస్తావు కాని రెండు పగిలిన మనసుల్ని అతకగలననే అనుకున్నావా? విరిగిన రెండు హృదయాల మధ్య మమతల వంతెన వేయగలననే అనుకున్నావా ?

ఈ పవిత్ర భారతదేశంలో ఒక మగవాడు తన భార్య విషయంలో విశాలత్వం చూపించిన సంగతి ఎక్కడైనా విన్నావా? భార్య శరీరమే కాదు...... కేవలం ఆమె మనసు అపవిత్ర మైనదని తెలిసినా కూడా సహించలేని పురుషుల ప్రపంచ మిది. అటువంటిది పూర్తిగా ఒకరాత్రి మరో వ్యక్తితో గడిపిన భార్యని ఎంతటి వున్నతుడైనా స్వీకరించగలడా ? ఒకవేళ స్వీకరించినా నిండు మనసుతో ఆమెని ఒక్కనాటికి హృదయంలోకి చేర్చుకోగలడా ? అటువంటిది, నేను ఇంత జరిగినా ఇంకా నా భర్తతో కాపురం చెయ్యటం ఎలా సంభవం? ఇంక నాకు ఏం మిగిలింది? ఈ విషాదంతో, ఈ అశాంతితో రోజులు దొర్లించకపోతే మాత్రం వచ్చిన నష్టమేమిటి ? ఈ విశాల విశ్వంలో సంధ్య అనే ఒక మనిషి లేకపోతే వచ్చే అవాంతర మేమిటి?'' అంటూ కన్నీరు


[illegible] రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం !



[illegible]స్త్రప్రయోగం, అంగం [illegible]న్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టుద్వారాకూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి.

డా.దేవర, ఫోన్:551, మార్వాడిగుడివద్ద, తెనాలి.
బ్రాంచి : 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17.



విటమిన్లు మరియు ఖనిజములు
మీ కుటుంబము యొక్క ఆరోగ్యమునకు ఎంతో అవసరము



వారికి తగినన్ని లభిస్తున్నాయా?

అవి లభించకపోతే, వారికి ప్రతి రోజూ విమ్‌గ్రాన్ బిళ్ళ యివ్వండి. రోజంతా మీ కుటుంబంలోని వారందరినీ ఉత్సాహంగా, శక్తివంతంగా ఉంచేందుకు విటమిన్లు, ఖనిజ పదార్థాలుగల విమ్‌గ్రాన్ వాడండి.

విమ్‌గ్రాన్®
వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు
11 విటమిన్లు + 8 ఖనిజ పదార్థములు






SQUIBB®
SARABHAI CHEMICALS LTD.

® ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం. దీని లైసెన్సుడు ఉపయోగదారులు ఎస్‌సిఎల్.

ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది

Shilpi-SC-2A/75 tel

# పత్రికా డైరీ

## బట్టబయలయిన రహస్యం

మద్రాసు రాయపేట ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన ఓ పదిహేనేళ్ల బాలుణ్ణి చూసి డాక్టర్లు కొయ్యబారిపోయారట. ఆ పదిహేనేళ్ల బాలునికి రెండు జననాంగాలు ఉన్నాయట. ఒంటేలు పోసుకోడానికి ఒకటే ఉపయోగంగా ఉందట. తత్సంబంధమయిన బాధ చికిత్స కోసమే ఆతను ఆసుపత్రికి వచ్చాడట. రెండు జననాంగాలు, ఒకే మూత్రపిండమూ ఉన్న అతనికి. రెండు జననాంగాలుండటం చాలా అరుదయిన విషయమనీ, అరవయి లక్షల మందిలో ఏ ఒక్కడికయినా ఇలా రెండు జననాంగాలు ఉండవనీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోవిందస్వామి ప్రకటించారట. అతను పదిహేను ఏళ్ల కాలం ఎలా పెరిగాడు. ఈ వింతను ఇన్నేళ్ళ తని తల్లిదండ్రులెలా దాచారు! ఏమో!!

* * *

మైసూరు విశ్వవిద్యాలయం సిండికేట్ సమావేశం హాజరై, తిరిగి బెంగుళూరు వెళ్తున్న ఎ. లంజప్ప అనే ఆయన కారును టి. పి. సి. వారి లారీ గుద్దిందట. దాంతో 52 ఏళ్ళ లంజప్పగారు, ఆయన కారు డ్రయివరూ అక్కడికక్కడే చనిపోయారట. ఆయన కర్ణాటక మంత్రిమండలి మాజీ సభ్యుడట. ఈ ప్రమాదం [illegible]ద్య ప్రాంతంలో జరిగినదట.

## పసి ఛాతీపై గుండెకాయ

ఆగస్టు ఏడో తేదీన [illegible]కి చెందిన [illegible]న్‌లో ఓ ఆసుపత్రిలో పుట్టిన పసివానిగుండె శరీరం బయట ఉన్నదట. ఏ ఆచ్ఛాదనా లేక, మాంసపు ముద్దవలె ఉన్న ఆ గుండె ప్రసవ సమయంలో ఏ రాపిడి లేకుండా తట్టుకున్నదట. ఈ గుండెకాయను శరీరంలో పెట్టి శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు సుమారు ఆరు సార్లు ప్రయత్నించి, లోపల గుండెకాయ పట్టే జాగా లేక ఆ పని విరమించుకున్నారట. ఆ పిల్లాడిని ఆగస్టు 27వ తేదీన ఫిలడెల్ఫియా పిల్లల ఆసుపత్రికి తీసుకునివస్తే, అక్కడి భారతీయ డాక్టరు సక్సేనా అనే ఆయన గుండెల మీది చర్మం సాగదీసి, దానితో ఆ గుండెకాయకు ఆచ్ఛాదన కలుగజేసి, ఆపరేషను విజయవంతంగా చేశారట. ఈ పిల్లవానికి ఛాతీ మీద ఆ గుండెకాయ ఎత్తుగా కాయవలె కనిపిస్తూ ఉంటుందిట. గుండె తన పనిని చక్కగా చేస్తున్నదని సక్సేనా అన్నారట. ఇదే విధంగా రెండొందల మంది శిశువులు పుట్టినట్లు ఆసుపత్రి రికార్డులలో ఉందని, అయితే ఎవ్వరూ కూడా రెండ్రోజులకంటే బ్రతికినట్లు లేదనీ ఆసుపత్రి డాక్టరన్నారట.

## ధర్మాత్మురాలి హత్య !

తాడికొండకు చెందిన 73 ఏళ్ల యశోదమ్మ అనే ఆవిడ తనకున్న ఆస్తినంతా యదాశక్తి దానధర్మాలకు ఉపయోగిస్తోందట. ఇది గిట్టని ఆమె అల్లుడు సీతారామయ్య ఏలూరులో చదువుతున్న తన కొడుకు సహాయంతో 24వ తేదీ యశోదమ్మ పీకనొక్కి ఆమెను చంపి, చేతికందిన నగానట్రా డబ్బాదస్కం పట్టుకుపోయారట. అంతేగాక, అతి తెలివిగా ఎవరో తన అత్తగారింట్లో పడి, ఆమెను చంపి నగనట్రా ఎత్తుకుపోయారని పోలీసులకు తెలియజేశారట. వారు కుక్కలతో వస్తే ఆవి సీతారామయ్యనే పట్టుకుని, నిజం కక్కించాయట.

## ముష్టివారి నిర్మూలన!?

అక్టోబరు రెండు నుంచి తమ నగరంలో ముష్టివారుండరాదని, అలా ఎవరయినా రూలు నతిక్రమించి వచ్చితే వారిని పట్టుకుని నగరపాలక సంఘం ఆధ్వర్యంలో ఉండే శరణాలయాలకు పంపుతామని, బలమూ, వయస్సూ కలిగిన ముష్టివారికి, పనిచేయగలిగినవారికి, పనులు కలిగించి ముష్టెత్తడం నిర్మూలిస్తామని కాలికట్ నగరపాలక సంఘం ప్రకటించిందట.

* * *

యాభయిమూడేళ్ల యువకుడైన ప్రసిద్ధ నటుడు, దర్శక నిర్మాత యన్టీ రామారావు ఇప్పటికి రెండు వందల డెబ్బయి చిత్రాలలో కథానాయకుని వేషం వేశారట. ఇది బహుశా మన దేశంలోనే గాక ప్రపంచంలోనే రికార్డట. ఇండియాలో అయితే ఇహ ప్రపంచమంతటా అనొప్పేసుకోవచ్చు. ఎన్. తాను వెస్ట్ జర్మనీ నుంచి సినిమా స్టూడియోకి సంబంధించిన పరికరాలు పదిహేను లక్షల రూపాయలు పెట్టి కొన్నట్టూ, హైదరాబాద్‌లో తాను కట్టమన్న

---

పన్నీరుగా వుండిపోయింది సంధ్య.

* * *

సూర్యుడు పూర్తిగా పశ్చిమాద్రికి నిష్క్రమించాడు. పల్చగా సంధ్యవెలుగు పరుచుకుంది. పూర్తిగా సూర్యుడు నిష్క్రమించాక పై చంద్రోదయం కాకపూర్వమే జగమంతటా పరచుకునే ఆ సంజె వెలుగులో అందంగా మసెంలో ఆహ్లాదంగా ఉంటుంది. ఆ సంధ్యా సమయపు అందానికి పరవశించని వారు అరుదు. కాని పాపం ...

## జీవన సంధ్య

అటు సూర్యునికి కాక ఇటు చంద్రునికి కాని ఆ సంధ్య బ్రతుకు ఎంత అల్పమైనది? ఎంత నిరుపయోగమైనదో కదా! ఆ బాధ మనకి అర్థం కాదు. ఒక్క సంధ్యా కాంతికి తప్ప.

కిటికీ రెక్కకి ఆనుకుని బయటికి చూస్తున్న సంధ్య గాఢంగా నిట్టూర్చింది.

"అమ్మాయి ! సంజెచీకట్లు ముసురుకుంటున్నాయి దీపం పెట్టమ్మా" అన్న తల్లి పిలుపు సంధ్య చెవులకి తాకి విరాగిలా నవ్వుకుంది.

"సంజె చీకట్లు కాదు. ఈ సంధ్య జీవితంలోనే చీకట్లు ముసురుకున్నాయమ్మా" అనుకుంటూ బరువుగా కదిలింది. ఆ చీకటే చీకటి ! మళ్ళీ వెలుగుని చూడలేదు సంధ్య ! ఆమె జీవితమే చీకటి మయం అయిపోయింది.

* * *

ఇరవయ్యవ, శతాబ్దిలోని ఒక నవనాగరిక యువకుని తొందరపాటుకి ఒక్క రాత్రి జరిగిన దుర్ఘటనకి రెండు యువహృదయాలు అశాంతికి నిలయాలు అయ్యాయి. ఒక నిండుజీవితం బలిఅయి పోయింది. 'రామా కృష్ణా' అంటూ నిశ్చింతగా కాలం గడప వలసిన వయసులో, ఒక వృద్ధ దంపతులకు ప్రతీరోజూ తల్చుకు తల్చుకు దుఃఖించ వలసిన దుస్థితి ఏర్పడింది.

(అయిపోయింది)

---

దసరా సంచికలో (17-10-'75)

కొత్త సీరియల్ **'శ్రావణ సంధ్య'**

ప్రారంభం!